Regd No. N. 45 / M. 3813

విడిపత్రిక ౦-౧-౩

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

నంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ ... చిత్రభాను ఆషాఢ బ॥ ౭ (...) సోమవారము ● సంచిక ...

జర్మనూ సేనలు అజోవును పట్టుకొనినవి

ఈజిప్టుపై శత్రువిమానాల దాడులు

జూలై ౨౭వ తేదినుండి ౩౦వ తేదివరకు వివిధ కేంద్రములనుండి వెడలిన యుద్ధవార్తలిక్కడ వివరింపబడుచున్నవి-

బర్మా

బర్మాలో జపానీయుల విమానాశ్రయాలు ... బ్రిటిషువిమానాల దాడులు ప్రతిరోజూ జరుగుచు చేయుచున్నవి ... [illegible]

చైనా

[illegible]

ఆస్ట్రేలియా

[illegible]

ఈజిప్టు

[illegible]

రష్యా

[illegible]

వాషింగ్టనునగరముపై విమానాలు

[illegible]

అట్లాంటిక్ సముద్రములో ఓడల ప్రయాణాలస్థితి

[illegible]

స్వీడనుకు జెర్మనీ హెచ్చరిక

[illegible]

బ్రిటను, జర్మనీలపై విమానాలదాడులు

[illegible]

రెండవ యుద్ధరంగము

[illegible]

మిత్రమండలికి అమెరికాసహాయము

[illegible]

స్వాతంత్ర్యవాగ్దానముల గ్యారంటీలుకాదు కావలసినది

ఇపుడే స్వాతంత్ర్యమవసరము

గాంధీమహాత్ముని ప్రకటన

వర్ధా, జూలై ౨౭-

భారతదేశ స్వాతంత్ర్యము విషయమై అమెరికా, చైనా ప్రభుత్వములవారి కాంగ్రెసు అంగీకరించునా అని యునైటెడ్ ప్రెస్ ప్రతినిధి అడిగిన ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు గాంధిమహాత్ముడిట్లు చెప్పెను:-

భారతదేశమునకు స్వాతంత్ర్యమిచ్చెదమని గ్యారంటీచేయుటకేకాదు కాంగ్రెసు కోరుట ... ఇప్పుడే స్వాతంత్ర్యము అవసరము ... [illegible]

గాంధీమహాత్ముని ఉద్యమానికి అనుకూలురు

[illegible]

గాంధిమహాత్ముని నూతనోద్యమ పరిమితులు

ఆంధ్రపత్రిక విలేఖకునితో డాక్టరు పట్టాభిగారి అభిప్రాయాలు

బందరు జులై ౨౩

మహాత్మ గాంధిగారి నూతనోద్యమమునుగూర్చి డా॥ పట్టాభి సీతారామయ్యగారిని మా ప్రత్యేక విలేఖరి సందర్శించినప్పుడు ఈ క్రింది సమాధానములనిచ్చిరి,

ప్రశ్న:- గాంధిగారు సూచించిన "బహిరంగ తిరుగుబాటు" Open Rebellion యొక్క స్వరూపమేమిటి,

జవా:-తిరుగుబాటంటే అందరికీ తెలిసినది దానినిబహిరంగంగా యేదాపరికము లేకుండా ఉద్దీపింపజేయుటమే, ప్రభుత్వప్రసంస్థలను కట్టుబాటులచట్టాలనూ ఉల్లంఘించడము పూర్వము జరిగిన గొప్పకిసాయిలకలహము రహస్యంగా తలపెట్టబడి క్రమంగాహింసాపూరితమైన యుద్ధంగామారింది. అల్లాగేహింసాపూరితంగా అతిగుప్తంగా రాజకీయకుట్రలన్నీ మొన్నటిదాకాజరుగుతూవచ్చినవి, శాసనోల్లంఘనము కూడా బాహాటమైన తిరుగుబాటేగాని అంతకే సమగ్రమైనది కాదు.

ప్ర:-అయితేపూర్వముజరిగిన శాసనోల్లంఘనములకుదీనికి భేదమేమిటి?

శాసనోల్లంఘనముల క్రోడీకరణం

జవా:-ఇదివరకుజరిగినశాసనోల్లంఘనములన్నిటి క్రోడీకరణమేయిది. పూర్తిగా అహింసాపద్ధతులపైననే ఉద్యమమునడుపబడును.

ప్ర:-౧౯౨౧ సం॥రములో త్రివిధ పలువిధ బహిష్కరణములుండునా?

జ:- ఉండును.

ప్ర:-హరతాళ్ మాలు, సమ్మెలుండునా?

జ:- ఉండును.

ప్ర:- పికెటింగో?

జ:- అదనుచిమా పికెటింగు ప్రారంభింపబడును. నూవిట్లాఅయిటంవారీగా చూడవలసినపనిలేదు, నీవుఒకవ్యక్తితో గాని అధికారముతో గాని తిరుగబడేటప్పుడు దానియొక్కపరిణామము నీకు తెలుస్తుంది. నీబుద్ధికితోచినట్లు, పెద్దచాకచక్యంతో విజయావేశంతోను నీవే కార్యకలాపాలను సాగిస్తావు

జెయిలు నిబంధనలు

ప్ర:-ఇదివరకుద్యమములలో జైలునిబంధనల కట్టుబాటులోనుండవలెననెడినియమము జైలుకువెళ్ళినవారందరికుండెడిదిగదా? ఈ తడవకూడా అట్టి నియమముండునా?

జవా:-ఈతడవ యిటువంటినియమమేమీవుండదు. నిక్కచ్చిగాచెప్పాలంటే, జైలులోవున్న చట్టాలందేవి భేదించలేనప్పుడు జైలునిబంధనల కెందుకుకట్టుబడివుండాలి? అయితేవ్యక్తులవిచక్షణపై నాధారపడివుంటుంది.

నిరాహారదీక్షలు

ప్ర:-జైలు నిబంధనల నుల్లంఘించడమంటే నిరాహార దీక్షలకు గూడ ఖైదీలు పూనుకొనవచ్చునా?

జ:-నిరాహారదీక్షలప్పుడప్పుడు అవసరమైతే కావచ్చును. దానికవసరమైయేఖైదీయైనా నిరాహారదీక్షకు పూనుకొనినయెడల అదివారియొక్క పూర్తిస్వంతబాధ్యతపైననేచేయవలెను అయితే నిరాహారదీక్షలచేసినాంటికొనకలెంపటనుండి ప్రజలు ప్రభుత్వమునుకంటుంబద్వారా, రాయబారాలద్వారా ఒత్తిడిచేసి అనేకొనపుస్తారనియేమాత్రముయెంచవద్దు- ఈతడవ అటువంటిబయటిసహాయమునుబట్టి ఏదియు జరుగదు.

ప్ర:-అలాయితే ఖైదీ ఇచ్ఛతోనూ నిరాహారదీక్ష వహించవలసిందేనా?

జ:-అవును. యెంతమందో మహామహులైన దేశభక్తులుచేశారు- దశాబ్దులకూలేను యతీంద్రనాథదాసు (మరణించెను); మాక్ స్వినీ (ఐర్లండు) పూర్వ రీతిగనే (బర్మా) మొదలైనవాళ్ళంతా అలాటివాళ్ళే,

హింస తలయెత్తితే

ప్ర:-ఈఉద్యమంలో హింసచెలరేగినయెడల గాంధిగారు దానికిబాధ్యతవహిస్తారా?

జ:- ఈవిషయమై గాంధిగారే స్పష్టంగా నిర్ధారించారు. దానినందరు మనసునుచేయాలి. గాంధిగారేమన్నారంటే "నాఉద్యమమువల్ల కొట్లాటలు కలహాలు రావాలని నాకేమాత్రము యిష్టములేదు దేశాభిమానమైన తగినంతశ్రద్ధ తీసికొంటున్నాను అప్పటికీహింస చెలరేగినయెడల దానికినేనేమీ పూచీవహించను. అటువంటిపరిస్థితులేర్పడవు, అలాంటివి జరుగటానికి వీలులేదు."

(జులై ౧౯తేది హరిజన్)

గాంధీని నిర్బంధిస్తే

ప్ర:-గాంధిగారిని బాహ్యప్రపంచముతో సంబంధములేకుండానిర్బంధించి, హరిజన్ పత్రికను ఆపివేసినయెడల గాంధిగారి ఉద్యమాన్ని యెలాగడుపుతారు?

జ:-ఆయనఅన్న "బహిరంగ తిరుగుబాటు" అనేమాటలకే ప్రపంచమందలిపత్రికలు అందులోముఖ్యంగా అమెరికా బ్రిటనుపత్రికలు యెంతగ్గోలుపడ్డవో మీరంతా చూస్తూనేవున్నారు- ప్రచారము సంగతి గాంధిగారికేవదలండి-అతని యొక్క మహా అహింసాస్త్రముయొక్క కిటుకులు గాంధిగారికే తెలుసు-బంధింపబడ్డ గాంధిగారు స్వేచ్ఛలోనున్న గాంధీకంటె ప్రబలంగా పనిచేస్తాడు-మౌనముద్రవహించిన గాంధి అవిశ్రాంతముగా నిలువలేని బాలుకలతో మాట్లాడుతారు-నిర్బంధములేనప్పుడు ఒకబాలుకతోనే మాట్లాడుతారు ఆయన-ఆయన నిరాహారదీక్ష పూనాడంటే ప్రపంచమంతా కల్లోలపడవలసిందే- అలా యేభంగపమును చేయలేదు చేయబోలదు, లేకపోతే గాంధిగారి చర్యలనుగూర్చి ప్రపంచానికెందుకంత శ్రద్ధాకర్షణం! యెందుకంటేఆయనమూర్తిలేనిస్వేచ్ఛాదేవియైజగత్తూ మారుతమువలె సంచరిస్తారు-అజేయమైన పూర్వపశ్చిమసామ్రాజ్యాలన్నీ వాటి శక్తిమానమైన నాజీజము, ఫాసిజము, ఇంపీరియలిజము, వ్యాపార తత్వము పరిశ్రమతత్వము ఫ్యూడలిజములతో కూకటివేళ్ళతో సహా కదలిపోతున్నాయి

దేశంలో ఆదరణ

ప్ర:-ఈసారిఉద్యమానికి దేశము బాగా దోహదమిస్తుందని మీ విశ్వాసమా?

జ:-నావిశ్వాసము విశ్వాసముఅటుంచు-ముందుఅమెరికా బ్రిటనుదేశాలు గజగజలాడిపోతున్నాయి-తలమునకలవారు గాంధిగారిని ఈగోచీపాతరాయుడని, బక్కచిక్కినబొందెగాడని మారుపోనలబరువైనాలేనివాడని, ఇండ్లూవాకిలీలేనివాడని, ఇదినాదిఅనేదిలేని స్థితప్రజ్ఞుని, కర్మవీరుడిని, ప్రపంచరివట్లు యెరిగిపోయేవాడు.

ప్ర:-అయితే యెందుకింత బెదురుతారు?

జ:-ఇరవైయేండ్లక్రితము గాంధిగారినిగూర్చి గిల్బర్టుమర్రే, అనేఇంగ్లీషు రాజకీయవేత్త యేమన్నాడో వినండి-

"ప్రపంచంలో మానవభూషణంగా కాంచని, కష్టములనులక్ష్యంచేయని, ధనమునుగాని ద్రవ్యముగాని నమ్మితేతరచేపడని గాంధితో వ్యవహారము జరిపేటప్పుడు జాగ్రత్తగవుండండి- అతను అపాయకరమైన శత్రువు- అతనిశరీరాన్ని మీరెప్పుడు వశ్యముచేసుకోవచ్చును గాని ఆయన ఆత్మనుమాత్రము మీరు బంధించలేరు-"

-(ఆంధ్ర పత్రిక)

డెయిలీహెరాల్డు బెదరింపులకు మహాత్ముని జవాబు

వర్ధాతీర్మానమునువిరసించుచు డెయిలీ హెరాల్డు పత్రికలో ప్రధానవ్యాసములో వ్రాసినదానిని గురించిగాంధిగారు సంపాదకునకిట్లుతంతివార్తను పంపినారు.

ఇప్పుడు అన్ని దేశాలవారును కాంగ్రెసువారిని బెదరించి లొంగదీయవలెననిచూచుచున్నారు. ఇట్లు బెదరించుచున్నవారిలో మీరు కూడా చేరుట దయాకరమైనను లేకుండా నరకుటంటిదే- ఇట్లు బెదరించుటకు ఆధారమేమియునులేనపుడు కనుక యితరుల ప్రోత్సాహమే దీనికికారణమైయుండవలెనని తోచుచున్నది."

డెయిలీ హెరాల్డు ప్రత్యుత్తరము

దీనినిగురించి సంపాదకీయవ్యాసములోయిట్లు వ్రాయబడినది.

"బ్రిటిషుప్రభుత్వమువారి ప్రోత్సాహమువల్లనే కనీసమున్నట్లు చేశారని గాంధీగారభిప్రాయపడినట్లుకంపిస్తున్నట్లు తోచుచున్నది.అదియెంతమాత్రము నిజముకాదు బ్రిటనులో లేబరుపార్టీకిచెందిన స్త్రీలకు శ్రామికులకు యీపన్నంగాక యిటువంటి అభిప్రాయమేయున్నదను నమ్మకముతోనే ఇట్లు విమర్శచేయబడినది- లేబర్ పార్టీవారి అభిప్రాయమును వెల్లడించుటయే యీపత్రికకు ముఖ్య కర్తవ్యము,"

సర్ నృపూ సూచనలు

సర్ తేజబహాదూరు సప్రూగారు "టైమ్సు ఆఫ్ ఇండియా"కు ఒకలేఖవ్రాయుచు శా. బ్రిటిషుప్రభుత్వము, ముఖ్యముగా అమెరీగా భారతదేశవ్యవహారాలలో సక్రమముగా ప్రవరించలేదని విమర్శించుటకు యేమాత్రము వెనుదీయుటంలేదనియు, అయినను యీసమయములో వర్ధాతీర్మానాల నాచరణలోపెట్టుటవల్ల మహాప్రమాదము సంభవించుచున్నదని స్పష్టముగాచెప్పకతప్పదనియు! యీసమయములో వివిధపక్షముల విభేదములతోగొట్టుకొని ఒకటిగా పనిచేయవలసిన ఆవశ్యకముగలదనియు తెలుపుచున్నారు. రానున్న ఉపద్రవము నెదుర్కొనుటకు తాను నమ్మినసూచనలను యీక్రిందివిధముగా తెలుపుచున్నారు,

౧ ఒకటి యుద్ధముముగిసిన ఒకసంవత్సరములోగా భారతదేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యము లభించునని బ్రిటిషుప్రభుత్వము స్పష్టముగా, నొక్కప్రకటనజేసి క్రిప్సుప్రకటన నుపసంహరించుకొనుటతో నేర్పడిన ప్రతికూలభావమును తొలగించవలెను

౨. ఈలోగా అన్నివిషయములలోను సైన్యాయికత కొన్ని సమిష్టిపక్షాల నే అనుసరింపనన్నిప్రకటించవలెను, అయితేశత్రువునుండి భారతదేశమునురక్షించువిషయములో భారతప్రభుత్వమును బ్రిటిషుప్రభుత్వమును నాలోచనతో నడుచుకొనవచ్చును. ప్రస్తుతభారతశాసనమువలన కొన్ని ప్రతిబంధకములుగలవనియు, శాసననిర్మాణముగాని లేవనియు పలుకుపలుకులు పలికినందువల్ల ఇకలాభములేదు, ధర్మబలమును ఆచారమును ముఖ్యముగగొని ప్రభుత్వశాసనమును చక్కగానడుపవచ్చును. అట్లుగాకున్న ఉపద్రవపరిస్థితినెదుర్కొనుటకష్టము, ఏధర్మబలము ముందుకు రావలెను-

౩. దేశీయాంగరక్షకశాఖలను భారతీయులపరము చేయవలెను. భారతశాసనములో చెక్కడము కొన్నిశాఖలు ఇంగ్లీషువారిచేతులలోనుండవలయుననియు కొన్ని భారతీయులపరమైయుండవలెననియులేదు. ఇండియాలోప్రభుత్వ సేవయందు పదిసంవత్సరముల అనుభవముగలవారు ముగ్గురుండవలెననిమాత్రము శాసనములోనున్నది. అట్టివారు ముగ్గురు యీరోజునదొరకగలరు.

౪. రాష్ట్రములందు ప్రభుత్వాధికారములోనుండు అడ్వైజరులనుతీసి సంయుక్తపక్ష ప్రభుత్వమును స్థాపించవలెను.

౫. అందరునుశత్రువునునిరోధించు పెట్టుబడి విషయమునందే శక్తిని ఆలోచనను వినియోగించవలెను.

౬. గాంధి, జిన్నా, సావర్కరు! యితరపక్షములనాయకులుగలిసి ఒక కాన్ఫరెన్సుజరిపి అందుయుద్ధసమయములో యేవిధముగ ప్రభుత్వమును నడుపవలెనో పరిష్కరించి భవిష్యత్తులో రాజ్యాంగనిర్మాణమునకు వలయునేర్పాటులుచేయవలెను.

౭ అట్టికాన్ఫరెన్సు జరుపువారలకు భారతప్రభుత్వమువారు పూర్తిజేయవలెను.

పంజాబుకాంగ్రెసు ప్రముఖుల రహస్యసభలో రాష్ట్రపతి

లాహోరు జులై ౨౩.

పంజాబుజిల్లా కాంగ్రెసుకమిటీల అధ్యక్షులు కార్యదర్శులు, పంజాబురాష్ట్రీయ కాంగ్రెసుకమిటి కార్యనిర్వాహకవర్గసభ్యులు, కాంగ్రెసు అసెంబ్లీపార్టీసభ్యులు పాల్గొన్నరహస్యసభలో నేటిసాయంత్రం మౌలానా ఆజాద్‌గారు ౨౦ నిమిషాలసేపు ఉపన్యసించిరి- కమ్యూనిస్టు నాయకులుగూడ సభలోనుండిరి.

ఆజాదుగారు వర్ధాతీర్మానములోనిఅంతరార్థం అనువదించిరాతో కాంగ్రెసు కార్యక్రమానికి సిద్ధపడవలెనని కాంగ్రెసువాదులనందరిని హెచ్చరించిరని తెలియుచున్నది.

కాంగ్రెసుతీర్మానమునుసంయుక్తజాతులను ఉద్దేశించిచేసుకొనుటకిదే మొదటిసారి. దీనికిప్రత్యుత్తరములేకపోతే కాంగ్రెసుతనఉద్యమమునుప్రారంభించవలసివచ్చును''అని మౌలానాసాహెబుగారన్నట్లు తెలియుచున్నది-

సమావేశమారంభమగుటకుముందుకొందరుసోషలిస్టులుసమావేశగృహముముందుప్రదర్శనముచేసిరి- కాంగ్రెసునుండి కమ్యూనిస్టులను మియాన్ ఇఫ్తికారుద్దీనుని బహిష్కరించవలెన నినదించిరి-

మౌలానాగారు హాలునుండి బైటికివచ్చి ప్రదర్శకులు కేకలువేయుచుండ కాంగ్రెసుసభ్యులపై తమకు ఫిర్యాదులేవైనవున్నచో క్రమముగా తెలుపుట మంచిదనిరి.

ఆజాదుగారు నేటిరాత్రి ఢిల్లీకి బయలుదేరిరి.

ఖమ్మం హరిజనుల కష్టాలు

ప్రస్తుతము ఎర్రగుంటలోయున్న హరిజనుల గృహములన్నియూ పూర్వముడిబిజనులభీమ దగ్గరయుండేవి-సుమారు పన్నెండు సంవత్సరముల క్రితము అప్పటి మ్యునిసిపాలిటీ వారు వారిని ఎర్రగుంటలో స్థిరముగ నివాసమేర్పరచెదమని వారిని ఎర్రగుంటలో సైను ప్రకారము వారిని స్థలములో యుండ్లుకట్టించి కొద్దుపూచాలేయించిరి.

కాని ప్రస్తుతము ఎర్రగుంట స్థలమంతయూ, పట్టణముఅభివృద్ధి చేయుట్కైమగాచేసి వారిని ప్రకారము స్థానములు లేపినారని తెలియుచున్నది-

పట్టణాభివృద్ధికి యీహరిజనులు అటంకములు-అందుకని వారిని అచ్చటినుండి లేచి పోవలెనని చూపించిన ప్రదేశమున హరిజనులను ఏకలగృహములను కట్టుకొండని స్థానికమున్సిపాలిటీ వారు ఇచ్చుచున్నారట-

కొంతకాలముక్రిందట మీరావారుగారు యిక్కడికివచ్చిరి- హరిజనులందరూ సుమారు రెండువందలమంది దరఖాస్తుద్వారా తమయిబ్బందులను తెలుపుకొనిరి-దానిమీద మీరావారుగారు హరిజనులను పూర్వస్థలమునందే అనగా ఎర్రగుంటలో నే యుంచెదమని అభయమిచ్చిరట-

కాని హరిజనులు అచ్చటనుండి కొల్పకపడరి కదంతుయుమరలవారిని విచారగ్రస్తుల చేయుచున్నది.వారుఅచ్చోటునుండి లేచినవారికి చాలకష్టములు కలుగును-

౧-లేక-అకష్టంసైపనించే హరిజనులుమరల యిండ్లుకట్టుకొనుట-

౨-హరిజనులు తదితరజనులతో కలిసి మెలిసియుండుటగాన వారియుద్ధతవగ్గరాలను ఎంతయినాఅలవాటుపడుచున్నారు-

౩-శ్రీ అనుమూలకొండొట్లాదిగారు దయతో హరిజనబాలురకు విద్యవర్ధింపుటకై సుమారుకొయ్యిరూపాయిలవిలువగల ఒకభవనము కట్టించియిచ్చిరి.అదిఎర్రగుంటలోనే వారియుపయోగార్థ మైయున్నది.

౪-అట్టిభవనములో సుమారు కలుబడి హరిజన విద్యార్థులకు,స్థానిక హరిజనసేవకసంఘమువారి మూలమున, విద్యగరపబడుచున్నది.

౫-హరిజనులుకూలీపనిగరాలు చేయుకొనుటకు ఫ్యాక్టరీలుదగ్గరగ నున్నవి-వారిని అచ్చటినుండి లేవదీసిన దినలతైమునకే కష్టమగును.

హిందూమతములో యున్న అంటుదోషము శీఘ్రమ్యమును మూలచ్ఛేదించుటకై పెక్కింకడలయున్నారు. వెలవారిని అచ్చట నేయుంచి పట్టణముపెరిగి చేసిన అచిరకాలములోనే అంటుదోషముశమింపచునని మేము నమ్ముచున్నాము-

ఇన్ని సౌకర్యములు గలవారిని అచ్చటినుండి లేపుటవారిని యిబ్బందులపాలు చేయుటయని సేమరించుమన్నాము-కాపునవారిని అచ్చటనే యుంచవలయునని మనవిచేయుచున్నాము.

ఇట్లు,
చిర్రావూరి లక్ష్మీనరసయ్య
ఖమ్మంజాలాక్ ఆంధ్రజనసంఘకార్యదర్శి

వైశ్యహాస్టల్

(స్వ-వి-) ఖమ్మం

సుమారు పదిహేనుసంవత్సరముల క్రిందటఅరవపల్లివారిచే ఖమ్మంమెట్టునందుఒకమందిరము నిర్మింపబడి ప్రయాణీకులుదిగుటకు మంచివసతిగ లిగియున్నది- యీమందిరమునుండి విద్యార్థులకు భోజనవసతిగూడా ఏర్పాటుచేయబడియున్నది-ఇటీవల యీమందిరమే మూలమున దుర్వినియోగపరచబడి యీధర్మసత్రము వైశ్యహాస్టల్ గా ఉపయోగించినచో చాలామంది విద్యార్థులకు హాయిగారిగా నుండునదియు అందునియమితబ్రాహ్మణవైశ్యవిద్యార్థులకు ఉచితభోజనసౌకర్యము లకల్పించవలయునని యూ శ్రీయుత అరవపల్లి సూర్యనారాయణగారి రామకృష్ణగారు గట్టిఏర్పాట్లుచేయుచున్నారు-భగవానుడు వీరికృషిఫలవంతముగాచేసి విద్యార్థులకుమరింతగు భోజనసౌకర్యములను కల్గించుగాక!మరికొంతమందియితరభాగములప్రతినిధులుగా పనిచేయుచున్నట్లు తెలియుచున్నది-భగవానుడు వీరిపనికి ఆ భోజనమును మహాన్ని సద్బుద్ధితో సంతుగాక-

ప్రజారోగ్యము

ఇటీవల ఆరోగ్యశాఖవారు ఖమ్మంమెట్టువంమువేటినుండిగాని ప్రక్క గా హోరుచున్న కొలువునందిగాని నీరు మంచినీరుగాత్రాగుట కుపయోగింపరాదని ప్రజలకుదండోరావేయించి తెలియజేసిరి-దినములు అనారోగ్యముగానున్న దినములన్ని కలరాఖమ్మమునందుఅప్పుడప్పుడు అలవాటుగా వచ్చుచున్నదిగాన ఆరోగ్యశాఖవారు యిట్లుదండోరావేయించుట చాలామంచిదైయున్నది-వారు ఈవిషయమునకుశ్రద్ధగైకొనియిూవిధముగాకుట శాశ్వతముగానూవిరచో దియూవల్సరము ఖమ్మము కలరానుండి తప్పించుకొనును-ఇప్పటికిని కొన్ని కాఫీహోటలుహోటళ్ళలో బండ్లవారున యీటెపినీరునే ఉపయోగించుచున్నారు-కావున శ్రద్ధతోవారిని అరికట్టి ప్రజారోగ్యమునకు సహాయముచేయుట ఆవశ్యకము.

జై హిందు

అమ్మవారి పండుగ

(సికింద్రాబాదు)

సికింద్రాబాదు నగరంబునను తత్పరిసర గ్రామంబులందును ప్రతిసంవత్సరము నైపండుగ బహుకోలాహలముగ జరుపబడుచున్నది-వేదవిరుద్ధంబుగ దేవాలయములకడ పశుబలులొసరించుట హిందూధర్మశాస్త్ర రంబగు-అయ్యవిజ్ఞానలవమున్వేచసర్ధులకు హేయమైన కృత్యంబులు-పరమపవిత్రంబులై యొప్పెడి దేవాలయములు రక్తార్ద్రములనర్చి మహాభీభత్సములగొనర్చి పరమదయావారిధియగు నాయమ్మవారిని దయాశూన్యముగా ప్రేమశూన్యముగా నొనరించి యాదేవతదయను ప్రేమను శాశ్వతముగా దొరకుంటినను మెంత యవివేకకార్యము,

మహాజనులారా! ఈఘోరదురంతకార్యముల మాంపట్టుటకు నిర్మూలించి పరదేవతాలయముల పవిత్రతకు కళంకమునాపాదింపకుడని శుద్ధసాత్వికపూజలొనర్చి కంకణము కట్టికొనుడు-ఏతత్కార్య నిర్వహణమొనర్పు మానవసేవాసమితి, శ్మహితసంఘ, తదితర స్థానికభజనసమాజ-సేవక సంఘములకు తోడ్పడి ప్రోత్సాహకముగల యమూల్య సహకారంబునందుడు.

అగస్టు ౨౩ తేదీలకు జరుగునువనిసోమవారములందు భక్తులు దుకాణములుమానీరనుగమూహంతోషఙ కాలంటిప్పుగ లేరి యీయాహింసా కార్యములకు తోడ్పడప్రార్థితులు.—స్థానిక భజనసమాజములు తమభజనలతో సహభక్తులు వాలంటీర్ల గజేర్చియు తదితరస్థానిక సంస్థలు తమసభ్యులతో తోడ్పడి యీయుద్యమ నిరంతరముజయప్రదముగా నిర్వహింప తోడ్పడప్రార్థితులు.

అహింసాప్రచారము సర్వులకు హాని-గుట దేవాలయములు హింసపుంపవిత్రస్థానములగుట హిందూసోదరులెల్లరు, సనాతన, సంస్కార, ఆర్య, బ్రహ్మ, దివ్యజ్ఞాన, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, హరిజనసోదరులెల్లరు, వర్తకులు, సుహాస్యాలుకార్మికులు, కర్షకులు,ఉద్యోగస్థులు, అధికారులు, అనధికారులు, ప్రభుత్వమువారు, ఎల్లరుతోడ్పడి యీనికృష్టంబగు హింసను మార దోలసర్వవిధముల మాకు తోడ్పడగలందు అత్యంతవినయముతో ప్రార్థించుచున్నాము-

ఇట్లు
భవదీయకృపాభిలాషి
అ. వేదత్రాత్రేయ శర్మ
గౌ. కార్యదర్శి

దక్కన్ మానవసేవాసమితి
సికింద్రాబాదు
౨౬-౭-౪౨

ఇండియాకు స్వాతంత్ర్యమవసరము

నెహ్రూపండితుని వివరణ

అలహాబాదు జులై ౨౫-

"ఇండియాలో గాని చైనాలో గాని ఏర్పడు విపత్తును మేము చూచుచు ఊరకుండజాలము. ఇష్టపడము-ఈవిపత్తునెదిరించుటకు వారికి ఎక్కువగా సంబంధించినది-అందుచేత యుద్ధతత్వత తీవ్రమైనప్పుడుపరిస్థితులను ముఖ్యముగా ఇండియాలో తమ ప్రజలనే సృష్టించుట నవసరము-ఈవిధంగా పరిస్థితులు సృష్టించినందువల్ల మిత్రరాజ్యయుద్ధకృషికి అపారమైనఅదనపుబలము చేకూరును-స్వాతంత్ర్యమునుగుర్తించుటవలనను దురాక్రమణతో జరుగుచున్న ఈయుద్ధములో ఇండియా మిత్రరాజ్యాలమధ్యసహకారభావము ఏర్పడుటవల్లనమాత్రమే ఈక్రొత్తపరిస్థితులుఏర్పడ వీలున్నది- స్వతంత్రభారతదేశము ఆయుధబలమువల్లను తదితరమార్గాలవల్లనుకూడను రక్షించుకోగలదు- విశేషమంతయు భారతదేశముస్వాతంత్ర్యము పొందుటవల్ల ప్రజాబాహుళ్యములోఏర్పడు ఉత్సాహముమీద ఆధారపడియుండును." పండిట్ జవహర్లాలు నెహ్రూగారు "యునైటెడ్ ప్రెస్" విలేఖరికి ఇచ్చిన ప్రత్యేకఅభిప్రాయములో తెలిపినారు-

కాంగ్రెసుపై డెయిలీ హెరాల్డు చేసిన ఆక్షేపణనుగురించితా మేదియు విమర్శించుకొనదలచని నెహ్రూగారు ప్రకటించినారు- ఈపత్రిక చేసినఖండనవల్లనే కాంగ్రెసువైఖరి ధర్మబద్ధమైనదనిపూర్తిగా దృఢపడుచున్నట్లు నెహ్రూగారు తెలిపినారు-

బ్రిటిషుతేబర్ పార్టీకిని భారతదేశ ప్రజలకును మధ్య సమానాశయాలేమియులేవని స్పష్టపడుచున్నది- భారతీయప్రజలు ఒకభారతదేశమునేగాక ప్రపంచమంతటికినిమానవజాతికొరకుకోరుచున్నారు. అంతేగాని బ్రిటిషు సామ్రాజ్యముచేతిక్రింద మండవలెనని కోరుటలేదు-

"ఎప్పుడో స్వాతంత్ర్యమిత్తుమని వాగ్దానముచేయుటవల్ల లాభము కలుగక మానదు నెహ్రూ చున్నది- మేము సాతంత్ర్యము కోరుచున్నాము ఆస్వాతంత్ర్యమే ప్రధానసమస్యకాదు- ప్రస్తుతపరిస్థితిపదులకు గాచుటవల్లయున్నదే ప్రధాన సమ

క్కభారతదేశముమీద జరుగునురాక్రమణను తక్షమితీయుటకు చైనా,రష్యాలకుసహాయముచేయుట,మిత్రరాజ్యవిజయసాధనకు తోడ్పడుట ఎట్టి అన్న దే(ప్రశ్న)-ప్రస్తుతపరిస్థితులలో ఆప్రశ్నను యముగాపరిష్క-రించ వీలులేదన్న విషయమ్మే మాత్రముస్పష్టపడుచు నేయున్నది- ఇంతవరకును చేసినట్లుగానే మీదకూడ కాలముగడుపుచు బర్మాలోను,తదితర ప్రాంతాలలోను సంభవించిన అనర్థకమునుమరచిపోవుటయేఅనును- మరియు విపత్తును ఆహ్వానించుటకూడ అగును-

---

తిరువాన్కూరులో నిషేధాజ్ఞ

తిరువాన్కూరు సంస్థానములో నాగర్ కోయిలులో సభలయందుఉపన్యసించుటకును, సాహిత్యవ్యక్తికిలేక ప్రచారము చేయుటకును తమిళనాడ కాంగ్రెసు సోషలిస్టుపార్టీకి చెందిన శివానందు, పి.శి-జీవానందు గారలు ఆహ్వానించబడిరి-కానివారలపై ప్రభుత్వమువారుతిరువాన్కూరు రక్షణనిబంధనలనుసరించి వారలు అట్టిప్రచారముచేయరాదనియు భూతపన్నిపోలీసుస్టేషనులధికారము వ్యాప్తిగల ప్రదేశములలోనే యుండవలెననియు నిషేధాజ్ఞనొకదానిని వారలు నాగర్ కోయిల్ పరిసరమందు ఎదగాతుల గ్రామంలో ఉపన్యసించునప్పుడు జారీచేసినారు,

---

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర ఆషాఢ బ॥ ౨ సోమవారము

అమెరీ, క్రిప్సుగారల ప్రకటనలు

కాంగ్రెసువారి నర్వాతీర్మానముల తు ప్రవరనగా ఇద్దరు బ్రిటిషుమంత్రుల సమాధానములు వెలువడినవి. సర్ స్టాఫర్డు క్రిప్సుగారిది ఒకటి, అమెరీగారిది రెండవది. క్రిప్సుగారు భారతదేశమందు కాంగ్రెసు సత్యాగ్రహమునారంభించుచో దానిని సాగకుండచేయుటకు బ్రిటిషు ప్రభుత్వము అవసరములైన చర్యలనన్నిటిని నిర్భయముగా జరుపగలదని చెప్పుచు ఈపనిలో అమెరికావారి సాహాయ్యమును బ్రాడ్ కాస్టు ఉపన్యాసముద్వారా అపేక్షించిరి. అమెరీగారు బ్రిటిషుపార్లమెంటు కామన్సు సభలో ప్రశ్నలకు ప్రత్యుత్తరమిచ్చుచు క్రిప్సుగారు చెప్పినమాటనే భారతీయులను గురించి గట్టిగ హెచ్చరించిరి.

విచిత్రమేమనగా దురాక్రమణచేయుచున్న రాజ్యాలసేనలను ప్రతిఘటించి పోరాడుటకు బ్రిటిషుప్రభుత్వము ఏవిధముగ పట్టుదల గలిగియున్నదో భారతీయప్రజానాయకులును అదేవిధమైన అభిలాష గలిగియున్నారు. కాంగ్రెసునాయకులు శత్రుప్రతిఘటనవిషయములో గాంధిమహాత్ముని అహింసాపద్ధతియందు బ్రిటిషువారివలెనే విశ్వాసములేనివారై ఆయుధములతో పోరాడుటకు ఇష్టపడుచునే యున్నారు. భారతదేశములోని అన్నిపార్టీలవారలకును సంపూర్ణసంతృప్తి గలిగించగల గట్టిరాజ్యాంగమును ఇపుడే ఏర్పరచవలసినదను కోరికను గూడ కాంగ్రెసు వారు శత్రుప్రతిఘటనకార్యములకు ఆటంకము గునను హేతువుతోనే పట్టుదలతో కోరలేదు. యుద్ధరంగముల యందలి చర్యలు ఎట్లుజరుగవలెనో అతంత్రమున్నో కేవలరాజకీయనాయకులు తారుమారుచేయరాదనుఉద్దేశ్యముతో యుద్ధరంగములలో యుద్ధచర్యల విషయమున అధికారము నైనను కాంగ్రెసు అపేక్షించలేదు. ఇంతదూరము బ్రిటిషువారితో కాంగ్రెసుకు అనుకూల్యముయుండియు, అధునకు కాంగ్రెసు సత్యాగ్రహము చేయవలసివచ్చునని తలచునట్టియు, అట్టిచర్యలను కఠినముగ ఎదుర్కొనవలసివచ్చునట్టియు స్థితిఏర్పడుట విచిత్రము.

ఏమైనప్పటికీ కాని కాంగ్రెసువారి సత్యాగ్రహమను మాట పెద్దదిగా కనిపించినదిగాని, భారతీయ ప్రజలందరిని యుద్ధములో గట్టిపట్టుదలతో సహకారము చేయునట్లు వారిలో ఉత్సాహమును పురికొల్పుటకు తగిన బలమును తమకొసగుడని కాంగ్రెసుకోరినమాట ఎవరికిని గొప్పదిగా కనిపించినట్లు కానరాదు. లేనిచో ఇండియాలోని రాజకీయపక్షముల తంత్రములకు ప్రపంచస్వాతంత్ర్యమునకై పోరాడుచున్న అమెరికను, చైనీయు, భారతీయ, బ్రిటిషు సైనికులను బలిగొనుచుండవలెనని ఎవరో కోరినట్లుగా, క్రిప్సుగారు తామట్టిపనిగజాలమని చెప్పవలసిన అవసరమేమివచ్చెను? అమెరీగారుకూడ కాంగ్రెసును హెచ్చరించుచు స్వాతంత్ర్యమును, నాగరికతను బాధించుచున్న ఉపద్రవమును ప్రపంచములో లేకుండచేయుటకు మిత్రమండలి దేశములు ప్రతినబూనినవనీ, ఈప్రతిజ్ఞకు కాంగ్రెసుకోరిక అంతరాయమైన విధముగా హెచ్చరించవలసిన అవసరమేమివచ్చెను?

కాంగ్రెసుకోరిక మిత్రమండలివారి యుద్ధచర్యలకు [illegible]మునకు అంతరాయమగునను ట నిజమైనచో మిత్రమండలిరాజ్యాలలో ఒకటియగు చైనాదేశపు అధికారవైఖరిని దెల్పునట్లు కనపడు సెంట్రల్ డెయిలీ హెరాల్డుపత్రికయందు

> "బొంబాయిలో అఖిలభారత కాంగ్రెసుపరిషత్తుసమావేశము జరుగుటకు ముందే బ్రిటిషుప్రభుత్వవర్గమునకు చేరినవారు దూరదృష్టితోను రాజనీతిజ్ఞతతోను ఒకప్రకటనను చేయవలెను. వారు కాంగ్రెసునాయకులతో వెంటనే రాయబారములను జరుపవలెను. ఇండియాకు గౌరవమైన రీతిగా ఇండియాబ్రిటనులకు వెంటనే సమాధానముకూడా కావలెను. ఇండియా స్వాతంత్ర్యము లభించునను గట్టినమ్మకము నిపుడే బ్రిటిషువారు భారతీయులందరికిని కలిగించవలెను."

అను వ్యాఖ్యానము చేయబడునని మేము అనుకొనజాలము.

క్రిప్సుగారును, తర్వాత అమెరీగారును చెప్పినమాటలలో కాంగ్రెసు ఆశయములను దురాశయములుగ చిత్రించి, కాంగ్రెసు సత్యాగ్రహవచనమును మాత్రము దాని పరిధావపై ఖరిగామాపించి బెదరింపులను, హెచ్చరికలను చేయుటకుబదులు, సత్యాగ్రహవచనమును అప్రధానముగ నెంచి, ప్రధానసమస్య విషయములో కాంగ్రెసులో మిత్రమండలికిగల ఆశయసామ్యములనుగుర్తించి సమాధానసూచనలనుచేసిన ఎంతో బాగుండెడిది.

కమ్యూనిస్టులు కాంగ్రెసును వదలుదు

పంజాబు కమ్యూనిస్టుపార్టీ ప్రకటన

సర్ శిలోజాఖాన్ నూను గారు సమ్మతము కాంగ్రెసునుండి బయటికి పొమ్మనుచున్నారు. కాంగ్రెసునాయకులను సమ్మతులమల్లే చేయుటకై ఒత్తిడిచేయుచున్నారు- కాని మేము కాంగ్రెసునువదలము- మా దేశభక్తసంస్థలో నుండుటకు మాకున్న సిద్ధమైనహక్కున్నది-" అని కమ్యూనిస్టుపార్టీయొక్క పంజాబురాష్ట్రీయసమితి జులై ౩౧ తేదిన గావించిన ఒకప్రకటనలో నున్నది- ఆప్రకటనలో ఇంకనిట్లున్నది- "జపానీయప్రమాదము మన గుమ్మముకడ్డనే చేరియున్న ఈసమయమున, మనసన్నిహితములను ప్రేమాస్పదములునగు అస్తులను రక్షించుకొనుటకు జాతియందంతటికిని ఐకమత్యము అవసరము- ప్రభుత్వాధికారివర్గము తనవిధానమునకుతగినట్లు ఇపుడు దేశములోనున్న దేశభక్తిప్రేరితమైన ఐకమత్యమును మేము చీలికచేయుదుమని అనుకొనుచున్నారు- మేము వారికోరికనుతీర్పము. కాంగ్రెసు ఐకమత్యముకై మేము పోరాడగలము- కాంగ్రెసు, ముస్లిములీగుల ఐకమత్యముకొరకై మేము పోరాడగలము- ఫాసిస్టుల దురాక్రమణను ప్రతిఘటించుటకు బ్రిటిషుసామ్రాజ్యకాంక్షనుండి జాతీయప్రభుత్వమును ఊడలాగుకొనుటకును జాతియందంతటికిని ఐకమత్యము పొందుటకు మేముపోరాడగలము-

"కాంగ్రెసునాయకులు పోరాటము,అనుచున్న దానిని మేము ప్రతికూలించుచున్నాము-ఎందుకనిగాదానివల్ల చీలికలుకలుగును-అట్టిఅభిప్రాయ ప్రతికూలమగు నిరసనగాదికోరవర్గమువల్ల పరిధి ప్రజలనుమూడిక్రితో పికొనిరమ్మనుచున్న జపానీయులకు ఎదుటపాటు కొరకుగు చేయగలరు-అదిమనకు స్వాతంత్ర్యము నంకాకు ఓడుగునది, జపానీయులకు ఓడగునది

"జాతీయప్రతిఘటనకొరకు, జాతీయైకమత్యము,జాతీయైకమత్యముతో జాతీయవిమోచనము. ఇది మేము అందరియండియు అర్థించుచున్నది."

ప్రజోద్యమమును నిరోధించుటకు సాధ్యమైన ప్రతిచర్య జరుపుదుము

కాంగ్రెసుపై అమెరీగారి ఉరుములు

తిరిగి రాయబారములు జరుగవు: క్రిప్సుప్రతిపాదనలే స్థిరములు

జులై ౩౦ తేదిన లండనులో జరిగిన కామన్సుసభలో వివిధపక్షనాయకులు ఇండియానుగూర్చి అడిగిన ప్రశ్నలకు ఇండియామంత్రియగు అమెరీగారు సమాధానములిచ్చిరి.

భారతదేశమందలి పైన పజోద్యమము ప్రారంభమైనచో దానిని బ్రిటిష్ప్రభుత్వమువారు ఏవైఖరిని అవలంబి దాని ఎట్లు నిర్వీర్యము చేయవలెనో అమెరీగారు ఒకప్రకటనచేసిరి.

"భారతదేశమును రాజకీయపరిస్థితులపట్ల బ్రిటిషుప్రభుత్వమువారి వైఖరి ఎట్టిది" అని మిస్టర్ అమ్మాన్ (లేబర్ పార్టీ సభ్యుడు) ప్రశ్నించెను- ఆయన ప్రశ్నకు అమెరీచెప్పిన ప్రత్యుత్తరమిది-

"బ్రిటిషుపరిపాలనమును భారతదేశమునుండి వెంటనే ఉపసంహరించవలెననికోరుచు ఈ కోర్కెనుఅంగీకరించనిపక్షమున ప్రజోద్యమమును ప్రారంభించుదుమని బెదరించుచు కాంగ్రెసువర్కింగు కమిటీవారు ఒకతీర్మానమునుచేసిరి- అఖిలభారతకాంగ్రెసుసంఘమువారు ఆతీర్మానమును ధృవపరచవలసి యున్నది.

"బ్రిటిషుప్రభుత్వమువారితరపున సర్ స్టాఫర్డు క్రిప్సుచేసినప్రతిపాదనలలో భారతదేశభావిరాజ్యాంగమునుగురించి బ్రిటిషుప్రభుత్వమువారిఉద్దేశము స్పష్టపరచబడినది- ఆప్రతిపాదనలు భారతజాతీయజీవితములోని ప్రధానవర్గాలవారి ఆమోదమును సంపాదించుటకు సాధ్యము కాకపోయినది-అందుచేత వాటినిఉపసంహరించవలసివచ్చినది-అయినను, ఆప్రతిపాదనల ప్రధానోద్దేశమును నిశ్చయముగ కొనసాగించవలెనని బ్రిటిషుప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి-ఇదివరకేచేయబడినప్రతిపాదనల విస్పష్టస్వరూపాన్ని పూర్తిగా తలక్రిందుచేసి, బ్రిటిషుపరిపాలనము వెంటనే ఉపసంహరించవలెనని కాంగ్రెసు కోరుచున్నది-దీనిని అంగీకరించినపక్షమున శాఖోపశాఖలతో బహుళంపేము గాయుచ్చు భారతసభ్యత్వ్యయంతము పూర్తిగామాయుత్తుగా తుత్తునియలైపోవును-చైనా,రష్యా చైనా, ఈజిప్టుమొదలైన యుద్ధరంగాలకు మిత్రరాజ్యాలశక్తిని, సహాకారాన్ని, సంపదను కేంద్రీకరించవలసినసమయములో ఈప్రమాదము వాటిల్లును-

"దీనినిమించిన అపకారమునుఊహించుటకైన నుకించేను అధికమునిమైన ఒకయుద్ధరంగములో ఇంకటిఘోరప్రమాదము సంఘటించుటకుసద్భావముగ అవ్వట్టుల స్వతంత్రనిరాకృతిని తెలుపవలెను. "ఇండియా సంపూర్ణస్వపరిపాలనాధికారమును పొందుటకు పూర్తిఅవకాశాన్ని యివ్వాలనేతమ సంకల్పాన్ని బ్రిటిషు ప్రభుత్వంవారు పునరుద్ఘాటించుచున్నారు కాంగ్రెసు వర్కింగ్ కమిటీవారు చేసినతీర్మానంలో వివరించబడిన విధానమును సమర్థించుచున్న వారికందరికిని బ్రిటిషుప్రభుత్వమువారుఒక హెచ్చరికను చెయ్యకతప్పదు,అది ఏమనగా- పరిస్థితులనుఎదుర్కొనుటకు సాధ్యమైనప్రతిచర్యను జరుపుటకు భారతప్రభుత్వమువారుసమర్థులుగనుండి వెనుదియ్యరు." (ఈప్రకటనచెయ్యగానే సభలో హర్షధ్వానాలు చెలరేగినవి,

"మానవస్వాతంత్ర్యానికి, మానవసభ్యతకు ఏర్పడినప్రమాదమును తొలగించుటకు మిత్రరాజ్యాలు యుద్ధము సాగించుచున్నవి- ఈ విషమసమయములో నేమి, యుద్ధానంతరం భావిలో నేమి, భారతదేశము ఒకగొప్పపాత్రనునిర్వహించవలసిఉన్నది, విపక్షరథికాంతలతోసమ్మిళితమైయున్న ఆద్యమును భారతప్రజలు సహించరుగదా, మానవజాతి ధ్వంసానికి సమావళ త్రుప్తలైనవారిపై సాగుచున్న సమరమునకుపూర్తిగా సహాయపడకలరని బ్రిటిషు ప్రభుత్వమువారు ఆశించుచున్నారు."

అమ్మాన్, "మిస్టర్ అమెరీ క్లిష్టపరిస్థితిలో ఉన్నానని అంగీకరించుచున్నాను-కాని, సగం సగం బెదిరింపులతో సరిపెట్టక, బహుకాలంతరకు ప్రతిష్టను భంగముఏర్పడకుండ ఇండియాతో గట్టిప్రయత్నమును కోరిచేయరాదా?

మిస్టర్ అమెరీ; "చేతనైనదానిని ఇదివరకే పూర్తిగాచేసితిమి.

మిస్టర్ షిన్వెల్ (లేబర్]. "బ్రిటిష్ ప్రభుత్వంవారు ప్రతిపాదనలను మార్చుటకు, వాటినిం తిరించిదర్శించుటకు వీలున్నప్పుడుప్రస్తుతపరిస్థితులనుబట్టి తిరిగిరాయబారమును సాగించుటకుప్రభుత్వమువారు ప్రయత్నించుటమంచిది కాదా? మన కున్న విభేదాలు చాలవన్నట్లుభారతప్రజలలోతీవ్రసంఘర్షణకు తెరదంచుటకు కాదని మిస్టర్ అమెరీ అంగీకరించాడా?"

మిస్టర్ అమెరీ; "ఇదివరకేవిపులముగా చర్చలు జరిగినట్లు సర్ స్టాఫర్డ్ క్రిప్సుసభవారికి నివేదించాడుగదా!"

మరి నాలుగు ప్రశ్నలు

సర్ హెర్బర్టు విలియమ్సు (కన్సర్వేటివ్) "బ్రిటిష్‌సైన్యమును ఇండియానుండితొలగించినట్లయితే ఇండియాలోని సైనికజాతులకుంచిత మనుగడించేవారు లేరనుఅభిప్రాయంగమును కాంగ్రెసువర్కింగ్ కమిటీవారు చెందగలరని మిస్టర్ అమెరీ అనుకొనుటలేదా?"

మిస్టర్ లాకర్ లాంప్సన్ (కన్సర్వేటివ్) "ఏసందర్భములోను గాంధిని అరెస్టుచేయరా? స్వంతప్రచారమును సాగించుకొనుటకు మిస్టర్ గాంధికి ఇంకా అవకాశములుయిత్తురా?"

మిస్టర్ టాంక్రిడెడ్లు (ఇండిపెండెంట్) రాశియవ్యమని మిత్రరాజ్యాల్ని ఆహ్వానించుటకు అవకాశములేదా?,,

మిస్- ఎలినార్ రాథ్‌బోన్ (ఇండిపెండెంట్) "యుద్ధసమయములో మనయుద్ధకృషినిసాధించుటకు కాంగ్రెసువారుఎంతపెద్దగాప్రవర్తించినా, క్రిప్సుప్రతిపాదనలయందులో వుండగలవనీ, వాటిద్వారా భారతదేశంలో తమకుసంక్రమించగల అనుకూలపరిస్థితిని కాంగ్రెసువారువినియోగించుకొనవచ్చుననీమిస్టర్ అమెరీ ప్రత్యుత్తరానికి తాత్పర్యమా!,,

ఈనాలుగుప్రశ్నలకుకలిపి మిస్టర్ అమెరీచెప్పిన సమాధానమిది,-

"కాంగ్రెసుపార్టీవారు తక్షణకాలంలో ఏవిధమగాప్రవర్తించనున్నప్పటికి బ్రిటిషుప్రభుత్వమువారి ప్రధానోద్దేశములో మార్పురాదు-

కమ్యూనిస్టుల విడుదల

ఇండియన్ కమ్యూనిస్టుపార్టీపై నిషేధమును తొలగించుటతోపాటు అందరుకమ్యూనిస్టులకే అనువిడుదలచేసిరా? ఆఖరుమందు కమ్యూనిస్టుపార్టీపత్రికలన్ని ప్రకటించుకొనుటకు వీలుండుచూతుని మిస్టర్ సోరెన్‌సన్ పృచ్ఛచేసెను-

మిస్టర్ అమెరీ "యుద్ధకృషితోడ్పడ గోరుచున్నామనిప్రకటించిన కమ్యూనిష్టు ఖైదీలలో చాలామందిని భారతప్రభుత్వమువారున్ను రాష్ట్రీయప్రభుత్వాలవారున్ను ఇప్పటికే దుడలచేసిరి. ప్రతిఖైదీయును:ంచి ప్రత్యేకముగాలగ్గించింది మిగిలినవారినిగూడా విడుదలచేయుటజరుగును దౌర్జన్యముతోసంబంధములేని నేరాలను కొర్టులచేశిక్షించ బడిన కమ్యూనిస్టుల విషయములోనూడ ఇదేవిధానం అవలంబించబడును- "నేషనల్ ఫ్రంట్" "న్యూఏజ్" అనే కమ్యూనిస్టు పత్రికలపైనిషేధంతొలగించబడినది-

"డెయిలీవర్కరు బ్రిటిషుకమ్యూనిస్టుపత్రిక ఇండియాను చిప్రకటించవలదన్నదనే వదంతి నిజమైనదేనా?ని మిస్టరుసోరెన్‌సన్ ఆటు తర్వాతప్రశ్నించెను-

ఇండియా ప్రభుత్వవిషయమై యుద్ధానంతరంజరిగేఏర్పాటులలో ఇండియాలోని బ్రిటిషువర్తకులహితవిషయమై తగుశ్రద్ధవహించబడునావాని సర్ ఆల్‌ఫ్రెడ్ నాక్సుప్రశ్నించెను-

మిస్టరుఅమెరీ యుద్ధానంతరము భారతీయులందరుచేరి ఏరాజ్యాంగవిధానమును నిర్ణయించుకొనినను దానిని బ్రిటిషుప్రభుత్వము వారు అంగీకరించుటకుముందు బ్రిటిషువర్తకులఆస్తిపాస్తులరక్షణకు గ్యారంటీచెయ్యాలని షరతుపెట్టబడినవి బ్రిటిషుప్రభుత్వంతరపున ఇదివరకుచేయబడిన క్రిప్సుప్రతిపాదనలలో స్పష్టపరచబడినది- వాటిననుసరించి భావిభారతప్రభుత్వమునకును బ్రిటిషువారికినిమధ్య రాయబారాలుజరుగుట ఉచితమనిగూడా ప్రతిపాదనలలోసూచించబడినది-

క్రిప్సుగారిఅవినయమునకై నెహ్రూగారి విమర్శ

అలహాబాదు, జులై ౩౧

క్రిప్సుగారి బ్రాడుకాస్టు ఉపన్యాసమునకుపండిత జవహరలాలు నెహ్రూగారు ఈక్రింది సమాధానమిచ్చినారు;-

"వర్ధాతీర్మానముమీద భారతీయులును యితరదేశాలవారలును చాలవిమర్శనను చేయుచున్నారు. నేనిప్పటివరకు వీటినిగురించి ఏమియు చెప్పలేదు- ఈవిమర్శలను చేయుచున్న భారతీయులలో చాలమంది మొదటినుండికాంగ్రెసును నిరసించుచున్నవారే- ఇట్లువిమర్శించుట వీరికి నిత్యకృత్యముఐపోయినది. బ్రిటను, అమెరికాదేశాలవారు యీతీర్మానమును సరిగాచదువకనో లేక సత్యాగ్రహమునుజరుగకుండచేయుటకో యిట్టి విమర్శలను చేయుచున్నారు. తీర్మానములోనివాక్యములన్నియు చాలస్పష్టముగానే యున్నవి. బాధ్యతగలవారు కష్టకాలములో యథార్థస్థితిని గుర్తించకూడదని కొందరువాదించినారు- మనము గుర్తించకపోయినంతమాత్రమున అదిలేకుండదకప్పునా?

ఇపుడుక్రిప్సుగారి తీర్మానమునుగురించి అమెరికావారినుద్దేశించి రేడియోలో ఒకప్రకటనచేసినారు- దానిలో చాలఅసత్యకల్పనలున్నవి- క్రిప్సుగారువంటి తెలివిగల న్యాయవాదికనుక మహాత్ముని ప్రకటనలలోనిపూర్వోత్తరసందర్భములులేకుండ మధ్యమధ్యనున్న కొన్ని వాక్యములను మాత్రమే యీప్రకటనలో ఉపయోగించి బ్రిటిషుసామ్రాజ్యవాదులపక్షమున వాదించుటకుప్రయత్నించినారు ఈవిషయములో న్యాయవాదులయొక్క పనికిరావు- తమబాధ్యతనుగుర్తించిన రాజకీయనాయకులెవరునుకూడ యిట్లుచేయరు-

భారతదేశరక్షణయొక్క-టియే కార్యసమితివారికి ముఖ్యకర్తమైనది- దేశములోఅరాజకము అల్లకల్లోలమునుకలుగునని క్రిప్సుగారన్నారు- అంటకిపోయిండియాలో బ్రిటిషుపరిపాలనముతో లేకపోవలెను- దానిస్థానములో జాతీయప్రభుత్వమునొకటి యేర్పాటువలెను- దీనిలోఅన్నిపార్టీలప్రతినిధులు నుండవలెను- ఇటువంటిసంఘము యేర్పడుటనుగురించి బ్రిటిషునాయకులు వినయముతో అవమానకరముగా మాటలాడవలదు చేయుగూడదు. బ్రిటిషుప్రభుత్వమువారిదివరకు యిండియాకు చాల అపకారముచేసినారు- ఇప్పుడునుచేయుచున్నారు ఇందుకువారికిపశ్చాత్తాపముకలుగవలెను- వారు మిక్కిలివినయముతో మాటలాడవలెను-

యుద్ధంకల్లయిండియాకు అపాయముకలుగునని క్రిప్సుగారన్నారు- దీనివల్లనష్టపడేవారు భారతీయులుకాని క్రిప్సుగారుకారు, యుద్ధమువిషయమున క్రిప్సుగారికంటె మాకేయొక్కువఆత్రుతన్నది- శత్రువులు అసేవలఇండియామీదికి యుద్ధానికివచ్చినయెడల భారతీయులువారితో పోరాడుదురు- తమదేశమునుకమయుండ్లను కాపాడుకొనుటకు మాదేశీయులుతమప్రాణాలనుకూడవదలుదురు- అవకాశముకలిగిన చీనావారికూడభారతీయులే యుద్ధములో ఆత్యధికసహాయము చేతురు- కానియికరుణచేయరు

ఇదివరకేఇంగ్లాండు, ఇండియాదేశాలమధ్య వివాదములుచాలా అధికమైనవి. క్రిప్సుగారివంటివారిటువంటి అసత్యప్రకటనలను చేయుటవల్ల యీవివాదములుయింకను అధికమగునేగాని తగ్గవు. ఇండియాలోముసల్మానులును నిమ్నజాతులవారుయితరులును తమపక్షమున వాదించవలెననిరి క్రిప్సుగారికివకాలత్ నామా నిచ్చినారా? క్రిప్సుగారుపిలవనిపేరంటముగా వారిపక్షమున వాదించుటలో ముసల్మానులలోమిక్కిలి హెచ్చుమందిని అవమానపరచినారు- ముసల్మానులలోమిక్కిలి హెచ్చుమందిస్వాతంత్ర్యమునే కోరుచున్నారు-

ఇండియాకుస్వాతంత్ర్యము లభించుటకు అహింసపద్ధతివిరోధకముగానున్నదని క్రిప్సుగారిదివరకు చాలసార్లుచెప్పినారు. ఇండియాకుస్వాతంత్ర్యములభించినయెడల భారతీయులు అయుధములనుధరించియే శత్రువులతో యుద్ధముచేతురని మేమిదివరకే మిక్కిలిస్పష్టముగా చెప్పియున్నాము- శత్రువులనుతరిమివేయుటకు మేము అన్ని సాధనములనుకూడ ఉపయోగింతుము-యుద్ధవిషయములలో అహింసతో నిమిత్తములేదు. భారతీయులందరును యుద్ధములో చేరవలెననియే కాంగ్రెసువారి ముఖ్యముగా కోరుచున్నారు మరి దీనివల్లయుద్ధమునకు నిరోధముకలుగును,

వెంటనే భారతదేశస్వాతంత్ర్యము నంగీకరింపవలెను- అప్పుడుభారతీయులును మిత్రమండలివారును కలిసి శత్రువులతోపోరాడుటకు అన్నియేర్పాటులుచేసికొనవచ్చును- క్రిప్సుగారివంటివారుకూడ ప్రజాపక్షమున వాదించవలెను అనుకొనలేను- క్రిప్సుగారిట్లుచేయుటవల్ల ఇండియాబ్రిటనుదేశముల సంబంధమునకు మిక్కిలిగొప్పనష్టముకలిగినది- మరొక ఆంగ్లేయుడిట్టినష్టమును కలిగించియుండలేదు-

మహాత్ముని క్రొత్త ఉద్యమ ప్రభావము

వారములో పూర్తి ఫలితము

సర్దారు పటేలుగారి ఉపన్యాసము

అహమ్మదాబాదు, జూలై ౨౯

అహమ్మదాబాదులో జాతీయ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవ సందర్భమున బహిరంగసభలో ఉపన్యసించుచు జూలై ౨౯ వ తేది సాయంకాలము సర్దారువల్లభభాయి పటేలుగారిట్లు చెప్పిరి:—

"గాంధిమహాత్ముని ఈకట్టకడపటి స్వాతంత్ర్యోద్యమము స్వల్పకాలము మాత్రమే అతిశీఘ్రముగా సాగింపబడి వారంరోజుల లోపుగా నే ముగింపబడును—ఈపర్యాయము సాగి పబను ఉద్యమము అపమానమైనది; ఈయుద్యమముతో సంబంధములేకుండ ఏభారతీయుడును తటస్థముగా నుండుటకు వీలులేదు—విద్యార్థులు తమచదువులు చాలించి యీ ఉద్యమములో చేరవలెను—భారతదేశములోని విద్యార్థిప్రపంచములో కొన్ని విభేదములుండెను—కాని అవిభేదములన్నియు యిప్పుడు సమాధానపడవలెను. భారతీయులను—చీలదీయవలెనని మరొక మూడవవారు ప్రయత్నములు చేయుచున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యమువ్వబడినచో దేశముయొక్క పరిపాలనాధికారమును మహమ్మదీయులకే అప్పగించుటకు కాంగ్రెసువారు సిద్ధముగానున్నారు—ఈ ఉద్యమ సంకల్పమును కాంగ్రెసువారు విరమించవలెనని రైసాయిగారి కార్యనిర్వాహకసభ్యులు కాంగ్రెసువారికి హితోపదేశముచేసి సాగించిరి—కాంగ్రెసు పక్షమువారు రెండున్నర సంవత్సరములకాలము మాత్రమే ప్రభుత్వాధికార పదవులను చెలాయించియుండి ఆకాలములో వారుశక్తి లోపములేకుండా ప్రజలకు సేవచేసియుండిరి— కాంగ్రెసువారు పడిన శ్రమప్రయాసలఫలితముగా ఇతరులకు పెద్ద అధికారపదవులు లభించియున్నవి—కాంగ్రెసుకు చాలా స్వల్పసంఖ్యాకవర్గము మాత్రమేకడ్డదనివారలిట్టడు చాటించుచున్నారు. బొంబాయి నగరమందు అఖిలభారత కాంగ్రెసుపరిషత్తుసమావేశము ముగిసినవిమ్మట గాంధిమహాత్ముడు తనఉద్యమము ఉపక్రమించగానే వారికిఅండగాఎంత మంది అనుసరింపగలరో అప్పుడు తెలియగలదు—ఇప్పుడు అమెరికనుపత్రికలును, బ్రిటీషుపత్రికలును చాలా ఆందోళన చెందుచున్నవి—ఇదివరకెన్నడును అవి ఇంత ఆందోళన చెందియుండలేదు.

యుద్ధానంతరము భారతదేశానికి స్వాతంత్ర్యము ఇవ్వబడునని యు అంతవరకు వేచియుండవలెనియు కాంగ్రెసును కోరుచున్నారు—యుద్ధానంతరము భారతదేశానికి నిజముగా స్వాతంత్ర్యంయివ్వదలచియెడల, యుద్ధంముగియుటకుపూర్వము ఇప్పుడే ఆ స్వాతంత్ర్యమును భారతదేశానికి ఎందుకియ్యకూడదు?

గతపరోపా సంగ్రామకాలమందు చేయబడిన వాగ్దానములు చెల్లింపబడలేదు—ఆసంగ్రామములో భారతీయులు యేకమై సహాయముచేసినందుకుఫలితముగా రౌలటుచట్టమునున్ను, జలియనువాలాబాగుహత్యలున్ను లభించినవి—వెనుకటియనుభవములవల్ల కాంగ్రెసువిశేషజ్ఞానమును సంపా

మహాత్ముని మానసికాందోళన

వర్ధా జులై ౨౯—

రెండుదినములక్రింద హైదరాబాదు నుండి గాంధీజీని చూచవచ్చిన ఒక్కరెడ్డిప్రముఖునితో సేవాగ్రామ ఆశ్రమమునకుపోయి ఒ(రాత్రి)—ఆశ్రమములో సంగతి... గాంధీజీ ఆరోగ్యములోను, యిప్పటి ఆరోగ్యములోను చాలతేడాగలదు—యిప్పుడు గాంధీజీ నీరసముగానున్నారు—విశ్రాంతితీసుకొనుమని ఆశ్రమవాసులు డాక్టర్లుకోరినా యిప్పుడుకాదు—తీసుకుంటే పూర్తివిశ్రాంతే—(Etern Rest) అని గాంధీజీ సమాధానమిచ్చిరని తెలియుచున్నది—ఒక కాంగ్రెసునాయకునితో గాంధీజీ ప్రస్తుతపరిస్థితులు, దుర్భరముగానున్నవని చెప్పుచు యిట్లనిరని తెలియుచున్నది— "యీదేశములో జీవితము దుర్భరముగానున్నది. మనముమాట్లాడక ఊరకున్నయెడల ప్రాణము ఆపరిస్థితిలో ప్రపంచంలోని ... పద్ధతిరాలేక్క— పూర్తి వినయ యిప్పుడు గ్రహించగలదు."

—(ఆంధ్రపత్రిక

... దించినదికనుక, భారతదేశముమీదకుదండెత్తిరానున్న శత్రువు నెదిరించుటకును, భారతదేశము తన్నుతాను రక్షించుకొనుటకొఱకును స్వాతంత్ర్యము కావలెనని కోరుచున్నది—

భారతదేశ స్వాతంత్ర్య ప్రదానమువల్ల నే ప్రపంచ యుద్ధమున్నియు పరిసమాప్తి కాగలవు"

పలాన్ హర్రాజు అబ్కారి మామిలాత్

సికింద్రాబాదు ౧౩౫౧ ౨ ఫసలిబాబత్

ఈ పేరాగా మాలముగా జిల్లా సికింద్రాబాద్ అబ్కారిమామిలా ౧౩౫౧-౨ ఫసలి యొక్క-ఖ్యాహిష్మందులకు తెలియపరచడమేమనగా, ఇదివరలో అబ్కారిహర్రాజు ౧౨, ౧౩, మహాదేవర్ ౧౩౫౧ ఫసలీ తారీకులందు నిర్ణయింప బడియుండెను-ఇప్పుడుమహాకుమా నిజామత్ అబ్కారి హుకుమ్ ప్రకారముదద్దుచేయబడి ముందు ౯, ౧౦ మెహరు ౧౩౫౧ ఫసలి తారీకులయందు ఉదయపరు మొహతమీము అబ్కారిసికింద్రాబాదులో హర్రాజు కాగలదు-

ఇదివర లోపలాన్ ద్వార వెల్లడిచేయబడిన షరాయతులే ముందుకూడఅమలుపరచబడును-

సి. రి దస్తఖత్

మౌల్వీ మహమ్మద్ హైదర్ అలిఖాన్

మొహతమీము అబ్కారి సికింద్రాబాదు

హైద్రాబాదు బజారుధరలు

౨౭-౧౦-౧౩౫౧ ఫ-

కల్లా ౧౬ ౧౨౦ సేర్లకారము ధరలిస్తి తారీకు

వస్తువు	కల్లా ౧౬ ధర
	రూ. అ. పై.
కిచిడీ బియ్యము	౨౯ నుండి ౨౫ వరకు
సంబర్ల	౨౭—౨౫
శిర్లీలో గాంలు	౨౫, ౨౨
రాంసాగర్లు	౨౫—౨౨
గోధుమలు	౨౬ తాలు ౨౯
"	౨౫౦ ౨౮౦
అర్కాటి	౨౩ ౨౮ తాలు
"	౨౫౦ ౨౮ లో
కోవాపుటి	౨౩౪ ౨౮ ౨౨
జొన్నలు	౨౧౦ ౦, ౨౫
శనగలు	౭౧, ౨౨, ౨౦ వరకు
గోధుమలు	౨౬౪
ఉర్వి	౨౬ ౧౨ ౦ అన్నిరకము
పప్పు	౨౬౪౭ నర్కారివరకు
అన్నారి	౨౬౪౭
పోటీదారు	౨౮-౨౫
ఎర్రగోధుమలు	౨౬
తెల్ల కొన్నలు	౧౦౧౦ నుండి ౧౧౪ వరకు
పచ్చకొన్నలు	౧౬౪
పెసలు	౨౯ వరకు
కందులు దాద్రవి	౨౮ ౨౮౧౦
మినుములు	౧౯ ౦ ౦
అలసలు	౨౮ ౧౦ ౦
పప్పులు	౧౨ ౦ ౦
కప్పులు	
పెసర పప్పు	౩౮-౩౫-౩౬
కంది ,,	౩ ౨౪౯
సెనగపప్పు ,,	౩౬
అలసె ,,	౨౯ ౦ ౦
మినప ,,	
పెసర ,,	౨౫ ౦ ౦
బెల్లము	౨౯ ౭౦ ౩౧ ౩౨౭ వరకు
ఉప్పు	౧౩౪, ౧౮
వుల్లిగడ్డ	౯౦ ౪౦
వరుసు మందిర	౫౦ నుండి ౪౦ వరకు [illegible]
తక్కెర మణుము [౪౦ సేర్లు]	
జావా ,, ,,	౧౮ ౦ ౦
బొంబాయి ,, ,,	౧౬ ౦ ౦
మద్రాసు ,, ,,	౧౩ ౧౫ ౦
నిజామాబాదు ,, ,,	౧౩ ౧౨ ౦
ఎర్రచక్కెర ,, పల్ల	౩౫ ౦ ౦
కల్లచక్కెర ,, ౪౦ సే.	౧౯ ౦ ౦
ఎల్లిగడ్డ మణుము ౧౨ సే.	౬ ౪ ౦
అల్లం ,, ,,	౬ ౯ ౦
మణుము ౧౨ సే.	
కొబ్బరకాయ ,,	౧౧ ౯ ౦
పసుపు ,,	౬ ౦ ౦
మిర్చికాయ ,,	౬ ౯ ౦
పేరుసెనగకాయ ,,	౫ ౧౫ ౦
కిరోసిన్ (గ్యాస్) ,, డబ్బా	౧౫-౧౨-౦
నెయ్యి మణుము ౪౦ సేర్లు	
[illegible] ,,	౬౫ ౦ ౦
[illegible] ,,	౫౦ ౦ ౦
వనస్పతి డబ్బా ౧౬	౧౧ ౬ ౦
అనుదాలు బస్తా ౯,	౧౧ ౪ ౦
పేరుసెనగ ,,	౯ ౪ ౦
పప్పు ,,	౧౨ ౦ ౦
బంగారు తులం ౧౬	[illegible]
వెండి ౧౦౦ తు	[illegible]
,, తు ౧౬	[illegible]
నవరత్న ౧౬	[illegible]
మాంసం	
పోతు కల్లాకు	౧౬ ౧ ౬
కల్లాకు పాతీలు	౧౬ ౦ ౬

తక్కువవస్తువుల ధరలు ఇది వరలో సంప్రకటించినట్లే యున్నవి మారలేదు.

బొంబాయి ధరలు

(జులై ౨౮ తేదీన)	రూ. అ. పై.
వెండి (తయారు) తులాలు ౧౦౦కి	౯౮-౨-౦
,, ,, ౧౬ వాయిదా) రు. ౧౦౦కి	౯౩-౧౧-౦
బంగారు (తయారు) తులం ౧కి	౫౧-౧౫ ౬
(గవాయిదా) ,, ,,	౫౧-౧౨-౦

గమనిక:—

ధరలు ప్రతివారమును పరిశీలించబడి తెలుపబడును. అయినను ఏమైన తొరపాటులుండిన దానికి పత్రికవారు బాధ్యులుకారు.

మ. ఘ. వ. నిజాంస్టేట్ రైల్వే

నోటీసు

తాత్కాలికముగా ఈక్రింది స్టేషనులు వాటికెదురుగా చూపింపబడిన వ్యాపారములకు ౧౫ వ ఆగస్టు ౧౯౪౨ నాటినుండి మూసివేయబడును.

	పెద్దలైనుస్టేషన్లు	చిన్నలైనుస్టేషన్లు
౧ లోకలుమరియుత్రూ బుక్కింగ్ లో అన్నిరకముల సరకులఎగుమతి దిగుమతికొరకు	ఘాకూరు	బాలానగర్
	చిటిగిద్ద	భోగవోలు
	గోడాంగురా	చురావ
	గుంద్రాతిమాడ్గు	మాపాడు
	హల్బర్గా	ఎల్లోరారోడ్డు
	హెర్	షక్రాబాదు (నిజాం)
	కల్లుపూర్	గుళ్ళపల్లి
	కారెపూర్	కోడి
	కొలనూరు	మనోహరాబాదు
	మాల్ ఖేర్ రోడ్	మిర్ ఖేల్
	మర్ పల్లి	పేడ్ గాం
	మెట్టల్ కుంట	పూడూరు
	నాగలపల్లి	తయారు
	ఉప్పల్	ఉస్మాన్ పూర్
	పెండ్యాల్	
	రుక్మాపూరు	
	వడ్యాల్ నగ్నాత్	
౨ లోకలుమరియుత్రూ బుక్కింగ్ వ్యాగనులలో మాత్రమే అన్నిరకముల ఎగుమతిదిగుమతులకొరకు	గొల్లగూడ	
	హానపర్తి రోడు	
	జాఫర్ వాల్	
3 లోకలుబుక్కింగ్ లో చిన్న పార్సెల్లు తప్పయితరములగు అన్ని విధముల ఎగుమతిదిగుమతులులో కలుగాను, త్రూగాను వ త్రూబుక్కింగ్ లో అన్ని విధముల ఎగుమతిదిగుమతులు		దాలతాబాదు
		కర్మాడ్
		నాగర్ సాల్
		పింప్లి
		రంజాని
		కలమ్నూరిరోడ్డు
		సిర్లి

చీఫ్ కమర్షియల్ మేనేజరు.

భారతదేశముపై దురభిప్రాయప్రచారము

క్రిప్సుగారి బ్రాడుకాస్టుకు మౌలానా ఆజాదుగారి ఆక్షేపణ

కాంగ్రెసుకార్యసమితి తీర్మానముపైగావింపబడుచున్న అపార్థకల్పనలను తీవ్రముగఖండించుచు క్రిప్సుగారిఆక్షేపణలకు సమాధానమిచ్చుచు రాష్ట్రపతి మౌలానా ఆజాదుగారు నేడు పత్రికాప్రతినిధులతో ఇట్లుచెప్పిరి:-

కాంగ్రెసుకార్యసమితి తీర్మానమును గురించి ప్రతికూలురు ప్రకటించిన విమర్శనలు శ్రద్ధగా పరిశీలించితిని- పక్షాలములో బ్రిటీషువారు తగినరీతిగావ్యవహరించి ప్రవర్తించనిచో యెడల అందువల్లనే నెరవేరిత ములగూర్చి కాంగ్రెసుకార్యసమితి తీర్మానపుచివరిభాగములో చెప్పబడియున్నది- ప్రతికూల విమర్శకులు యీతీర్మానపుచివరిభాగమునే ప్రధానాంశముగాగమనించి దానిని గూర్చియే యెక్కువగా విమర్శించియుండిరి కాని, దేశములో ప్రస్తుతము ఏర్పడియున్న రాజకీయపరిస్థితులనుగాని, పూనుకొనవలసిన కార్యక్రమ సూచనలనుగాని గమనించకుండవిడిచిపెట్టిరి- ఈవిధము గావిమర్శించుచు దేశములో అరాజకములల్లకల్లోలము ఏర్పడగలదనిచెప్పుచున్నారని చెప్పిరి- ఇటువంటివర్ణనలేఇండియాపై దండెత్తదలంచినవారికి ఎక్కువసంతోషకరముగా నుండగలవు,

ఈవిధముగా రెండుపైపుల పదునుపెట్టి క్రిప్సు ప్రయోగించినట్లుగా విమర్శించుటవల్ల అటు అమెరికాలోని ప్రజలను ఇటు చైనాలోని ప్రజలను దురభిప్రాయములు కలుగవు- అవిశేషముగా ఖండించివిమర్శించుట చాలఅవివేకమైనపని. అందువల్లనే రాజ్యాలవారుచేసేటి దుష్ప్రచారమునకు కావలసినఅంశములను వారికి అందజేసినట్లగును- అమెరికావారినుద్దేశించి సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు చేసినరేడియోప్రసంగము అటువంటిదుష్ప్రచారమునకు పూర్తిగాసాధనమగుచున్నది-

వారుతమరేడియోప్రసంగములో కార్యసమితితీర్మానమును చదివినినిపించలేదు- ఎందువల్లననగా వారుచేసినవాదనకు కావలసిన ప్రత్యుత్తరమంతయు ఆతీర్మానములోనే యున్నది- క్రిప్సుగారితమవాదనకు ఆధారముగా గాంధిమహాత్ముని వ్యాసములలోనుండి ఒకటిరెండు మాటలను సందర్భశుద్ధిలేకుండ ఉదహరించిచెప్పినారు- ఈవిధముగాఅపార్థదోషకములగా, ఆయన ఉదహరించినమాటలను ఏమిఅనిచెప్పవలెనో గాంధిమహాత్ముడే చూచుకొనగలడు- సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు కాంగ్రెసుసంకల్పమును తెలియక అపార్థమైనచేసికొనియుండవలెను, లేదాబుద్ధిపూర్వకముగానే అపార్థమునకల్పించి చెప్పియుండవలెను-

క్రిప్సుగారిదాపప్రచారమువల్ల భారతీయులు విశేషముగోరదు లేరనియూ బ్రిటీషువారియెడల, దేశమంతటవేగముగా ద్వేషభావము ప్రబలమైనదనియు కార్యసమితితీర్మానములో చెప్పబడియున్నది- మలయాలోను, సింగపూరులోను, బర్మాలోనుజరిగినట్లుగా ఇండియాలోకూడజరుగకూడదను అతురతను కార్యసమితి తెల్పించెను- జపానువారుగాని, లేదామరేయితరశత్రురాజ్యముగాని ఇండియామీదికి దండెత్తినయెడల, ఆట్టివారలనుఎదిరించుటకు ఇండియాలో తగినరీతిగాప్రజాప్రతిఘటనబలమును నిర్మించవలెనని కార్యసమితికోరెను-

భారతదేశమునందు నవీనరాజ్యాంగవిధానము లేకుండ కట్టుదిట్టమైనపరిపాలనాధికారము లేకుండ భారతదేశమునువిడిచిపెట్టి బ్రిటీషువారు వెడలిపోవలెననిగా కాంగ్రెసుకోరుచున్నదని సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు ఏవిధముగా అన్వయించుకొన్నారో ఊహించలేకుండాఉన్నాము- ఆతీర్మానప్రకారముగా తాత్కాలికమైనసుస్థిరప్రభుత్వాధికారముకటేఏర్పడుటకు తగినపద్ధతిఆతీర్మానములోనే సూచింపబడియున్నది

అమెరికాయొక్క అభిప్రాయమును అమెరికావారికెరిగిన రేడియోప్రసంగములో చెప్పుచున్నారు- అమెరికాలోనివిద్యార్థులకు సలహాదారులకంటేఅధికారముగలవారిని ఇండియాలోనైపాయి గారికేమంత్రులుగాను- దువ్వబూను ఆటువంటిప్రభుత్వపద్ధతియేఉండుటవల్లను భారతదేశ రాజకీయవాదులకుకాను సూచించియున్నట్లు క్రిప్సుగారు చెప్పిరి- అమెరికావారునుఇండియాకును వారుకల్పించినసామ్యము దురభిప్రాయమునుకలిగించుచున్నది- క్రిప్సుగారు భారతీయులకుసూచించిన మంత్రివర్గపద్ధతివల్ల భారతీయులనెంతభ్రమింపచేయుటకు యత్నించిరో, అమెరికనులను చూయిప్పుడు అంతే దురభిప్రాయములతో భ్రమింపచేయుచున్నారు- భారతదేశమునివాసముగా స్వతంత్రరాజ్యమేమైనయెడలను, భారతదేశప్రజలచేఎన్నుకొనబడినఅధ్యక్షుడును భారతదేశాధిపత్యమును వహించినయెడలను, అమెరికాప్రభుత్వ మంత్రులతో సామ్యముకల్పించుట వర్తముగా నుండగలదు-

యుద్ధము ఒకవైపున జరుగుచుండగా భారతీయులుస్వాతంత్ర్యము కొరకైవాదించుట అనుచితమనికొందరు భావించుచున్నారు. కాని, స్వతంత్రమైనభారతదేశము తనశక్తి సామర్థ్యము నంతటిని మిత్రమండలిపక్షమునకే వినియోగించుననిఅట్టివారు గ్రహించవలెను. ఈజప్పుడుస్వతంత్రరాజ్యముగాపరిగణించి ఈజప్పుడేయొక్క స్వాతంత్ర్యమును గ్యారంటీ ఈయనందువల్ల ఇప్పుడు యీజబ్బుకట్టమగాకున్న ఆ చటుమిత్రరాజ్యాలవారియుద్ధకార్యక్రమమునకు శక్తిఅటంకములుకలగవు- కాని, అఖిలప్రపంచస్వాతంత్ర్యముకొరకును; శాంతికొరకునుమిత్రరాజ్యాలవారు సాగించుచున్న పోరాటములో స్వతంత్ర భారతదేశము పూర్తిగాపాల్గొనునని వాగ్దానము చేయుటకైనది-

"భారతదేశముయొక్క ఆత్మగౌరవముగా అభిమానముకాబడచున్న వారలందరును భారతదేశస్వాతంత్ర్యాభిలాషను ఎంతవరకు సమర్థించి వాదించగలరను విషయములో కాంగ్రెసుమహాసభవారికెట్టి అపోహలునులేవు-కట్టకడపటికెట్లయినను భారతజాతి తనలక్ష్యమునుసాధించుటకు తనఆత్మబలమునే పూర్తిగా నమ్ముకొనవలసినదైయున్నది.

భారతదేశవపారవిషయములో మిత్రరాజ్యాలవారు జోక్యముకలుగచేసికొనవలెననుదిజ్ఞకనకార్యసమితి తీర్మానములో లేదని నాఅభిప్రాయము- అటువంటి విజ్ఞాపనచేయుట కాంగ్రెసుమహాసభకుదేయిష్టపర్యాయము- ఈవ్యవహారము ఇకముందుఇండియాఇంగ్లండులకు సంబంధించినదికాదు-మిత్రరాజ్యాలవారు,ఇండియాలో పైనిక స్థావరమేర్పరచుకొనగోరుచున్నారు కనుక,యీవ్యవహార పరిష్కారము ఇండియాకును మిత్రరాజ్యాలకును సంబంధించినదై యున్నది-

భారతదేశస్వాతంత్ర్యవిషయము వేరములాడి చర్చించవలసినవిషయముకాదు ,భారతదేశస్వాతంత్ర్యముగ నిర్వివాదమైన స్థిరసిద్ధాంతము ఇప్పుడు కోరబడుచున్న రాజ్యాంగవిధాన పరిణామమేదియును మిత్రమండలియొక్క క్షేమలాభములను బాధింపజాలదు-ఇప్పుడుకోరబడుచున్న మార్పువల్లనే నిజముగా, మిత్రమండలియొక్క యుద్ధసంకల్పములను సాధించుటకును భారతదేశమును రక్షించుటకును భారతీయుల శక్తిసామర్థ్యములు పూర్తిగా వినియోగింపబడునని గ్యారంటీచేయబడగలదు.'

ప్రశ్న:-బ్రిటీషువారులోఅగిపోయిన వెంటనే కాంగ్రెసువారొక క్రొత్తప్రభుత్వమును ఏర్పాటుచేయుదురా?

జవాబు:-అవిషయమై కాంగ్రెసుతీర్మానములో స్పష్టముగనున్నది- భారతదేశము స్వతంత్రరాజ్యమనిఒప్పుకొనినయెడల, మిగిలిన విషయము లన్నియు పరస్పరసంప్రతింపులవల్లను రాయబారములవల్లను పరిష్కారము కాగలవు.

ఢిల్లీలో అమెరికను విలేఖకుల సంతృప్తి

ఢిల్లీ, జూలై ౩౧

నిన్న ఇక్కడవిలేఖకుల సభలో మౌలానా అబుల్ కలాంఆజాదు గారు మర్మములేకుండాను సమాధానసూచకముగాను చేసిన ప్రకటనవల్ల ఢిల్లీలోవున్న అమెరికాపత్రికలవిలేఖకులకు అధికమైనసదభిప్రాయముకలిగినది-"స్వాతంత్ర్యము,ఇబ్బనియుటకుఇండియాకు హక్కుకలదనిమిత్రమండలి వారు వెంటనే ఒకప్రకటన చేసినయెడలయుద్ధము ముగించుటకు ఇండియాపరిపాలనవిషయములో మిత్రమండలివారుచేయుసూచనలను ఆలోచించుటకు కాంగ్రెసువారు సిద్ధముగానే యున్నారు ,అని మౌలానాఆజాదుగారుదిలిచేసినప్రసంగమునకు రాయబారాలు కనకొలకయున్నదని యిప్పుడుస్పష్టముగా తెలిసినది-

"అమెరికావారినుద్దేశించి క్రిప్సుగారు చేసిన రేడియోప్రకటన కేవలముప్రచారముకొరకే-ఇదే బ్రిటీషు ప్రభుత్వమువారి కపటనీతియనిభావించవలెను.కనుకదానికి పామాణ్యత మీయనక్కరలేదు.ఇండియావిషయములో బ్రిటీషు ప్రభుత్వమువారవలంబించినపద్ధతిని ముందుగా అమెరికా ప్రభుత్వమువారామోదించనక్కరలేదు- ఇండియాస్వాతంత్ర్యముపొందవలెను- భారతీయులందరునున్ను పూర్ణముగా యుద్ధములో చేరవలెను-ఇవిరెండును ముఖ్యములేనని అమెరికావిలేఖకులు చెప్పినారు- ఇండియాస్వాతంత్ర్యవిష యములో వారలధికమైన సానుభూతిని కలిగియున్నారు-

"భారతీయులందరుసంపూర్ణముగాయుద్ధములోచేరుటకే వర్ధాతీర్మానము చేయబడెను.,,అనినిన్న మౌలానాఆజాదుగారు అమెరికా విలేఖకులతో నిర్ధారణగాచెప్పినారు.

కమ్యూనిస్టుల ప్రజాయుద్ధ వాదము

సర్దార్ పటేలు ఖండన

అహమ్మదాబాదు, జూలై ౩౧:

"సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారిరాకతో కాంగ్రెసు అశలుపటాపంచలైనవి- ఇండియానుండి బ్రిటీషు అధికారముతొలగిపోవలసినదిగా గాంధిగారుకోరకతప్పినదికాదు-,, అనిసర్దార్ వల్లభ్ భాయ్ పటేలుగారు నేటి సాయంత్రము గొప్పబహిరంగసభలోనుపన్యసించుచు చెప్పిరి-

నేటియుద్ధముప్రారంభమైనది మొదలుకొని కాంగ్రెసువిధానమును సర్దార్ పటేలుగారు వివరించినారు- వివిధసందర్భాలలో కాంగ్రెసు సహాయమునిత్తునన్న విషయమును జ్ఞాపకముచేసినారు. గాంధిమహాత్ముని సలహాలకొనుటకుకూడ సిద్ధపడియూ జా సూచనచేయబడినది- అయినను దానిని ప్రభుత్వమునిరాకరించినది- బ్రిటనుకుఇబ్బందికలిగించరాదనువిధానము అపార్థముచేసికొనబడినది- అమెరికాచైనాలలోవృద్ధిచెందుచున్న ప్రజాభిప్రాయమును ఎదుర్కొనుటకై సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు ఇండియాకుపంపించబడినారు- దేశమంతటను క్రిప్సుగారిప్రతిపాదనను ముస్లింలీగ్ పార్టీ కూడ టీకూడాలేకపోయినది-

గాంధీమహాత్మునికి బ్రిటీషువారినిష్కపటత్వము పట్లనమ్మకముపోయి విదేశదురాక్రమణను భారతీయులు ప్రతిఘటించుటకు వీలుగా బ్రిటీషువారు ఇండియానుండితొలగవలెననుచున్నారు- స్వతంత్రభారతదేశమే విదేశదండయాత్రను ప్రతిఘటించగలదు-

కమ్యూనిస్టుల వైఖరి

"ఇదిప్రజాయుద్ధమని కమ్యూనిస్టులు చేయుచున్నప్రకటనగురించి పటేలుగారుయిట్లుఅనినారు; "రష్యాకుసంబంధించినంతవరకును ఇదిప్రజాయుద్ధమే- రష్యాసాగించుచున్న వీరోచిత ప్రతిఘటనకు మనహృదయాలన్నియు పరమానందభరితములగుచున్నవి- ఇండియాబుద్ధిపూర్వకముగా అట్లాంటిక్ చార్టర్ నుండి తొలగించబడినది- బ్రిటిష్ సామ్రాజ్యపు అంతరంగిక వ్యవహారాలలో జోక్యముకలుగజేసికొనరాదను షరతుతో రష్యా బ్రిటనుతో ఇరువదిసంవత్సరాలఒడంబడిక చేసుకొన్నది. అనగా ఇండియాస్వాతంత్ర్యముతో రష్యాకునిమిత్తములేదన్నమాట. ఏమయినను కమ్యూనిస్టుపార్టీమీద నిషేధముఎట్లుకేంద్ర తొలగించబడుట సంతోషించవలసినసంగతి.

"బ్రిటిష్ వారికిత్వరగామిత్రులను సంపాదించుకొన్నది. కమ్యూనిస్టులనుసరిగా చూడవలసినదిగా యూ.యం.జోషిగారు కేంద్రశాసనసభలో తీర్మానముతెచ్చినప్పుడు సర్ రెజినాల్డు మాక్స్ వెల్ గారు ఉపయోగించినభాషను మనప్రజలింకను మరచిపోలేదు"

"డెయిలీ హెరాల్డు"కు జవాబు

"డెయిలీహెరాల్డు" విమర్శకు సర్దార్ పటేలుగారిట్లు జవాబిచ్చిరి-

"బ్రిటన్ లోమిగిలిన పార్టీలకంటె లేబర్ పార్టీచేసినదేమియులేదు- అదిఅధికారములో ఉన్నప్పుడే గాంధిమహాత్ముని అరెస్టుచేయుట, రౌండుటేబిల్ సమావేశములుజరుపుట కలిగినవి- మహాత్ముడుఆమరణనిరశనదీక్షవహించుటకు కారణమైన కమ్యూనల్ అవార్డునకు కారకుడు లేబర్ పార్టీనాయకుడగు రామ్సేమాక్డొనాల్డు. ఇప్పటికి బ్రిటీషు మంత్రివర్గములోని లేబర్ ప్రతినిధులు అభివృద్ధి నిరోధములో చర్చిల్ కు ఈడేగాకు ఏమాత్రమును తీసిపోరు-

గాంధిగారిని హిట్లరుతో పోల్చుట

విమర్శలకు గాంధీగారి జవాబు

"నావిమర్శలకుసమాధానం" అనే శీర్షికక్రింద గాంధీజీ "హరిజన్"లో ఈక్రింది వ్యాసాన్ని ప్రకటించినారు:-

"హిట్లర్ వలె నేనుకూడానియంతనని నన్ను విమర్శకులునిందించకూడదు- హిట్లర్, అతనికిసహచరులు వున్నపక్షంలో వారితో ఎవరువాదించరు- అతనిపనిత త్తరువులు జారీచేయుటయే వారిని ఎప్పుడైనఉల్లంఘించదలచిన చావుకు తెగించిఆపని చేయవలెను- నేనునామిత్రులతో రోజులతరబడి గావాదింతును- మిత్రులమీద గాని, శత్రువులు అనుకుంటున్న వారిమీద గాని నాకేమైనఅధికారములున్నవోయనిపోతూవాదం-ప్రేమ- ఈరెండింటియాలము గా నాకుప్రాప్తించినవే-

"ఇప్పుడు నేనును, కాంగ్రెస్ వర్కింగు కమిటీయునేయుపనులకు తెలిపోని కారణములు ఆరోపించువిమర్శకులు, వారి వాదమునకే విఘాతము కల్పించుకొనుచున్నారు- కాంగ్రెసువర్కింగు కమిటీసభ్యులు నాకీయకేవలలో అరితేరినవారు- వారుబాధ్యతలను పూర్తిగా గుర్తెరిగియున్నారు-

గతసమావేశమున నేనునామిత్రులతో ఎనిమిది రోజులువాదించినాను- వర్కింగుకమిటీసభ్యులకు నామాటల సహేతుకములనిపించి అప్పుడు నా వాదమునకు వారుసమ్మతించినారు- మిత్రులమీద గాని శత్రువులుఅనుకొనువారిమీద గాని నాకేమైనఅధికారములు ఉన్నచో అవిహేతువాదం, ప్రేమ- ఈరెండింటిమూలముగా నాకుప్రాప్తించినవే-

అందువలన నన్ను హిట్లరుతో పోల్చుటగాని లేకనన్నునియంతఅనేపదమునకు ఇప్పుడు అర్థం వస్తున్నదృష్టిలో వర్ణించుటగాని కర్మాభాసమే అగును-

కాంగ్రెస్‌ను హిందూసంస్థఅనిగాని,మతసంస్థ అనిగానివర్ణించుటకూడ సత్యాభాసమేయగును-

కాంగ్రెసు అసలైనజాతీయసంస్థ-దీనిని మతవైషమ్యములకు శంకను ఎంతమాత్రములేనట్టి లిబరల్ పార్టీతో నిస్సందేహంగాపోల్చవచ్చును- కాంగ్రెసుస్వచ్ఛమైన రాజకీయసంస్థ- నేడు లిబరల్ పార్టీలో పలువురుప్రముఖ రాజకీయవాదులున్నారు- వారు దేశసేవలలో ప్రఖ్యాతి గాంచినవారే- కాని, వారుప్రజలకసమ్మతములైన అభిప్రాయాలు కలిగివున్నందున అపక్షమునకు ప్రజాబలముఎంతమాత్రము లేకపోయినది- దేశములో ప్రజాబలముకలిగినట్టి జాతీయ సంస్థ కాంగ్రెసు ఒక్కటేఅనవలెను-దీనికేమైనములాభించిన జాతిమతవర్గభేదాలులేకుండ అలాభాలను భారతజాతి అంతయు అనుభవించును-

ఇట్టిజాతీయసంస్థకు అపఖ్యాతకలుగునట్లుదానికి మతసంస్థఅని, అక్షరాజ్యానుకూల సంస్థఅనియు అదికేవలముహిందూసంస్థఅనియు పేర్లుపెట్టి అమెరికాలోను,బ్రిటలోను ప్రచారం సాగించుచున్నారు- ఈయుద్ధ ముకేవలము మనదేశముతో కూడుకున్నది-అదేశాలకు అపోహలుకలిగించుటకే ఇట్టిప్రచారము సాగుచున్నది-

ఒకవేళ కాంగ్రెసు నిజముగా అక్షరాజ్యానుకూలసంస్థ యినపక్షమున, కాంగ్రెసు అవిషయమునునిర్భయముగా శెల్లడించుటకు ధైర్య సాహసములుకలిగివున్నది- అంతే గాని అట్లుప్రకటించుటవలనకలుగుఫలితములుగూడ కాంగ్రెసు లక్ష్యపెట్టునదికాదు-

కాంగ్రెసుసంస్థఇదివరలో రహస్య సంస్థగాను,హింసా విధానముప్రోత్సహించు సంస్థగాను పనిచేయలేదు- ఇప్పుడుకూడ అదేరీతి కాంగ్రెసు పనిచేయుచున్నది- కాంగ్రెసు అట్టిసంస్థ అయినపక్షములో అది ఇదివరలోనే అణచివేయబడివుండేది.

కాంగ్రెసునుగురించి అపోహలు కలిగేలాగు జరిగినవిమర్శలను గురించిఇంతవరకుచెప్పినాను- ఇక కాంగ్రెసుస్థితినిబలహీనపరచునట్టి సందర్భయుక్తమైనవిషయములు బైటికిరాకుండ విమర్శకులుకప్పివేయుటకు యత్నించుచున్నారు-వానినిగురించిఇక తెలుపుదును-

భారతదేశంనుండి బ్రిటిషుఅధికారులు వెడలిపోవలెనని కాంగ్రెస్ కోరుచున్నది- అనేకశతాబ్దాలుగా బానిసత్వమునకు అలవాటుపడినందున స్వాతంత్ర్య భావాలన్నీ పోగొట్టుకున్న వారు, పై కోరికను ప్రతిఘటించుచున్న సంగతిని ఆటులుంచినను- బ్రిటిషు అధికారులు ఈదేశమునువదలిపెట్టి వెళ్ళిపోవలెనని కోరుటకు భారతజాతికి స్వతస్సిద్ధముగాగల హక్కునుఎవ్వరును ఇప్పటికి సవాలు చేసియుండలేదు- కొందరు విమర్శకులుఈకోరికలో తప్పుపట్టుటలేదు- ప్రభుత్వమును ఇబ్బందిపెట్టదలచుకోలేదని కాంగ్రెసు ప్రకటించినమీదట, ఈసమయములో బ్రిటిషుఅధికారులను వెళ్ళిపొమ్మనుట సబబుగాలేదనియే విమర్శకులుఆక్షేపించుచున్నారు-

ఇండియాలోనుండి బ్రిటిషుఅధికారులువైదొలగిపోవలెనని కోరుచున్నప్పటికిని కాంగ్రెస్ వాంఛ నిష్కల్మషమైనదనియజాపుపరచుకొనుట కుమిత్రమండలికీవలు స్వతంత్ర భారతదేశప్రభుత్వముతో సంధిచేసుకొనిఇండియాలో ఉండుట సమ్మతించినది- కాని, విమర్శకులు ఈవిషయాన్ని బయటపెట్టకుండా చల్లగాజారవిడుచుచు-

అట్టితాత్కాలిక ప్రభుత్వమోజాతీయ ప్రభుత్వమో ఇండియాలోఏర్పడి, తనరక్షణకుతమంద లికీవలు వాటిగొంతునుపటకినట్లు నడువవలసినదే గాని వాటిచర్యలను అరికట్టుటకు ఈదేశములో ఎవ్వరికిని అధికారములు ఉండవు.

ఇప్పుడు ఇండియానుస్వతంత్రదేశముగా ప్రకటించినట్లయితే, మిత్రమండలివారికి మరింతస్వాతంత్ర్యము కలుగును-ఎట్లనిన ప్రస్తుతము బ్రిటిషుఅధికారులు మిలిటరీవ్యవహారాల సందర్భములో వారునాపిలేటు చేసినసభ్యులతో సరాలోచనలుజరుపవలసి ఉండును- ఇండియాకు స్వాతంత్ర్యము ఇచ్చినప్పుడు బ్రిటిష్‌వారు ఎవ్వరితోను సలహాచేయునవసరము లేకుండ స్వేచ్ఛగామిలిటరీవిధానమును సాగించవచ్చును- స్వతంత్రదేశము ఇట్టిస్థితిలో వుండుట చాల విపరీతముగా కనిపించవచ్చును- మనము యుద్ధప్రవర్తనమూలముగ నేఎట్టిపద్ధతి నిఅవలంబించదగునో నిర్ణయించగలుగుదుము-

కాంగ్రెస్ కోరిక నిరాక్షేపణీయమని గాఉండు ననిఇదివరలో నేనంటిని- ఆమాటలనుతిరిగి ఇక్కడజ్ఞాపకము చేయుచున్నాను- ఇప్పుడు మిత్రమండలికి సహాయపడదలచినవారు కాంగ్రెస్ స్థితిని జాగ్రత్తగాపరిశీలించి అందులోఏమైనలోపములు కనిపించినవానిని సూచించుట మంచిది- వావిమర్శకులనునేనుఒక సంగతినిచెప్పదలచినాను- అనేకమంది గొప్ప అనుమానాలతో నాదగ్గరకువచ్చి వారికోరికలోనిఅంతరార్థమును తెలుసుకొనుటకు యత్నించినారు- వారికి నావాదంపూర్తిగా నమ్మకమైనది- కాంగ్రెస్‌వాదము న్యాయమైనదే అనియు కాంగ్రెసుకు న్యాయముజరగనిచో దానిస్థితిని సమర్థించుకొనుటకు కాంగ్రెస్‌చర్యతీసుకొనుట న్యాయమేఅను అభిప్రాయముతో విమర్శకులు మరలిపోయినారు."

భారత దేశానికి రూజ్వెల్టుగారి మరొక ప్రతినిధి

రూజ్వెల్టుగారికోరికపైన వెండెల్ విల్కీ గారు, ఇండియా,చైనా, రష్యాలలో పర్యటనచేయనరిస్తున్నారని అందనులోనిభారతీయప్రముఖులకు వచ్చిన విశ్వసనీయమగువార్తవల్ల తెలియుచున్నది-

ప్రస్తుతము భారతదేశములో చెలరేగుచున్న జాతీయాందోళనను అరికట్టి బ్రిటనుఇండియాల మధ్యఏర్పడినభేదములను ఒకవిధముగపరిష్కరింపవలెననుఉద్దేశముతో రూజ్వెల్టుగారు విల్కీని ఇండియాకుపంపుచున్నారని తెలియుచున్నది- భారతదేశములో ఈసమయమున తీవ్రముగుజాతీయాందోళనవ్యాపించియుండ మిత్రమండలి రాజ్యములు భారతీయులఅండగనిలిచి తమవిధ్యుక్తధర్మముగా నెరవేర్చజాలరనియు, ఆంతేకాక తలవనితలంపుగ భారతీయులు అక్షరాజ్యాల వలలోపడిపోయినవారమనియు ఇట్టివిపరిణామమేర్పడకుండుటకై రూజ్వెల్టుగారిట్లు చేయుచున్నారనియు తెలియుచున్నది-

---

ప్రకటన.

బుక్సెల్లర్లకు,మరియు,ప్రింటర్లకు-

మంచి అవకాశము.

మాచేగుణించబడిన పంచాంగములు మున్నగునవి గత ౧౦ సంవత్సరములనుండి ప్రసిద్ధిబొంది వేలప్రతులు విక్రయింపబడుచున్నవి- ఇప్పుడుమావద్దశక: ౧౮౬౫ సుభాను సం॥ శక: ౧౮౬౬ తారణ సం॥ బుక్కుసైజుపంచాంగములు మరియు పాకెటుఘంటలపంచాంగములు ౧౯౪౩ సంవత్సర డైరీకిఉపయోగపడుగంటలపంచాంగము ౧౯౪౩ సం॥ క్యాలండర్లు మున్నగునవన్నియు మావద్ద గుణించబడి సిద్ధముగనున్నవి- అచ్చువేయించుకొని ప్రకటించుకొను ప్రకాశకులకు పై ప్రతులు ఉచితముగ నొసగబడును- వివరములకు వ్రాయుడు-

విలాసము-

భో॥ వేంకటరామేశ్వర జ్యోతిషి-

శంకరంపేట- వయా జోగిపేట

నైజాం-

ఒరిస్సాలోని ఆంధ్రుల అవసరములు

గంజాం - కోరాపుట్టి ఆంధ్రమహాసభ తీర్మానాలు

బరంపురం జూలై ౨౫:-

గంజాం-కోరాపుట్టి ప్రథమ ఆంధ్రమహాసభ ఆదివారమునాడు సమావేశమైనప్పుడు అధ్యక్షులు శ్రీరామచంద్రారెడ్డిగారి అధ్యక్షతనుయీక్రింది తీర్మానములు గావించెను.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణము

ఆంధ్రరాష్ట్రనిర్మాణ కృషి సఫలమగుటకై మద్రాసు రాష్ట్రములోని తెలుగుమండలముల వారందరుపనిచేయవలెను- ఆంధ్రరాష్ట్రము త్వరలో నేర్పడవలెను-మద్రాసునుంచి ఒరిస్సారాష్ట్రమునకు అన్యాయముగ మార్చబడిన తెలుగుప్రదేశములను తిరిగి క్రొత్తఆంధ్రరాష్ట్రమునకు మార్చవలెను-

ఈదేశంలో పుట్టిపెరిగినఆంధ్రులను ఈదేశపువారనిరుజువుచేసుకొనుటకు డామిసైల్డు సర్టిఫికెట్లుకావలెననికోరుట ఆక్షేపణీయము కాన ఒరిస్సాప్రభుత్వమువారు అనిరోధము తొలగించవలెను- ఒరిస్సారాష్ట్రంలోని యితరరాష్ట్రాలవారలాగుండి, అవసరమైతే యితరరక్షణలో హామీలన్ప్రవేశపెట్టుకొనవచ్చును-

తెలుగుఉపాధ్యాయుల ఒరియాపరీక్ష గావలెననివిద్యాశాఖవారు చేసిననిబంధనలను రద్దుచేయవలెను-

తెలుగుజనసంఖ్య యెక్కువగానున్న తావులందు తెలుగు పాఠశాలలను తెలుగుఉపాధ్యాయులతో నేర్పాటుచేయవలెను- ఒరిస్సారాష్ట్రములో గంజాం-కోరాపుట్టి జిల్లాల సేకముచేయుటకుపూర్వము తెలుగు,ఒరియా ఉపాధ్యాయులకు గల దామాషాయేవిధంగా ఉండెనో ఆదేవిధముగానేఉండునట్లు మార్పవలెను-

గంజాం కోరాపుట్టిజిల్లాలలోనే యుద్యోగమునకైనను ఎవరినైననునియమించునప్పుడు తెలుగుబాగాతెలిసినవారినే నియమించవలెను-

పాఠశాలలలో అనేకభాషలు మాతృభాషగాయుండే విద్యార్థులున్నప్పుడు ఎవరిమాతృభాషలో వారికిచదువుచెప్ప నేర్పాటు చేయవలెను-

బరంపురంప్రభుత్వ బాలికా పాఠశాలలో చిన్నతరగతులను, తెలుగుమీడియంక్లాసులను తిరిగి ప్రారంభించవలెను-

రవెన్షాకాలేజిలో విశ్వవిద్యాలయ పరీక్షకు చదువు తెలుగువిద్యార్థులు తెలుగుచదువుకొనుటకు దగినవసతులను చేయవలెను-

గంజాం-కోరాపుట్టి ఆంధ్రమండలములలోని ఆంధ్రులకష్టములను ప్రభుత్వమున కెరిగించుటకై గవర్నరువద్దకును ఒరిస్సా మంత్రివర్గమువద్దకును యీసభాధ్యక్షుని నాయకత్వమున నొక రాయబారము వెళ్లుటకు గంజాంకోరాపుట్టిఆంధ్రమండలిస్థాయిసంఘమువారలేర్పాటుచేయవలెను.

హైదరాబాదు (దక్కన్) నగరములో జూలైగా ౧౯౪౨ సంవత్సరములో జరుపదలంచిన అఖిలభారతవిద్యార్థిమహాసభ వాయిదాపడినది-

...

ఇండియా ఎడ్యుకేషనల్ కౌన్సిలు యొక్క సభ్యులు త్వరలో హైదరాబాదుకు రానున్నారని తెలియుచున్నది-

...

హైదరాబాదు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ కార్యసమితియొక్క ముఖ్యసమావేశము ఒకటిజరిగినది- అందులో సభయొక్క అర్గనైజరుఅగుసయ్యద్ బుసీ సయ్యద్ సిరాజుద్దీన్ గారిని అర్గనైజరుపనిచేయకుండ అంతఃవిధించుటకు తీర్మానించవైనది- ఉల్మారావారగు అబ్దుల్ కరీంతిమ్మాపూరిగారివిషయంలోఎట్టిచర్య అవసరములేదని తీర్మానించబడినది- బహాదరయారజంగుసవాబ్ బహదర్ గారుఅధ్యక్షతవహించిరి-

గోలకొండపత్రిక

Golkonda Patrika

Volu 17 — No 26 | Published on every Monday and Thursday — Hyderabad Dn. 3—8—1942

స్థానిక వార్తలు

సికింద్రాబాదు స్టేషనులో దిగుచుండిన [illegible] అను ఒక వ్యాపారస్తుని [illegible] ప్రభుత్వము [illegible] ఆరెస్టు చేయబడెను. [illegible] సికింద్రాబాదు [illegible] అభ్యంతర [illegible] విధించిరి.

... ...

జిల్లాపోలీసు శాఖ ప్రధానాధ్యక్షుడగు [illegible] గారు జిల్లాలలో దౌరా చేయుచున్నారు. వీరు వరంగాబాదు జిల్లా వెళ్ళియుండిరి. అక్కడి నుండి [illegible] వెళ్ళిరి. వీరు అక్కడ ఒక వారము [illegible] అక్కడ వారు పోలీసు [illegible] కార్యాలయమును పరీక్షించిరి. [illegible] పోలీసుస్టేషను నిర్మించుటకు ఏర్పాటుచేసిరి.

... ...

[illegible]

జపాను వ్యతిరేకసభలు

[illegible]

రయిల్వేబస్ పనివారికి ఘతుల్ఖాగారి సందేశము

[illegible]

"సోదరులారా!

[illegible]

ఆయుర్వేదవిద్యా వైద్య పరిషత్తు (బెజవాడ)

ఈసంవత్సరము (1-7-42) నుండి పదిరోజులు ఆయుర్వేద వైద్యపరిషత్తు బ్రహ్మశ్రీ వైద్యవల్లభరాణి ప్రసాదశాస్త్రులు గారి అధ్యక్షతను బెజవాడ రామమోహన లైబ్రరీయందు జరుపబడును. ఉపన్యాసములు ఆంధ్రభాషయందియే జరుపబడును. విద్యార్థులుగా రాగోరువారికి ప్రవేశ రుసుము రు 1-0-0 మాత్రము. భోజనవసతులు విద్యార్థులే భరించవలెను. బసబుచితముగ నీయబడును.

ఆంధ్రవైద్యమండలిచే అంగీకరించబడిన వైద్యవిద్యాసంస్థలయందు ఉత్తీర్ణులై మూడు సంవత్సరములకాలము వైద్యవృత్తియందున్నట్టియు పదిసంవత్సరములకు [illegible] వైద్యవృత్తియందున్నట్టి అనుభవజ్ఞులైన వైద్యులును పరిషత్తునందు విద్యార్థులుగా రావచ్చును.

ఆంధ్రదేశమందలి సుప్రసిద్ధవిద్వాంసులచే ఉపన్యాసములీయబడును. పరిషత్తునందు ఉపన్యాసకులుగా రాగోరువారియు వ్యాసములు పంపగోరువారియు పండితులు [illegible] ఉపన్యాసములకు [illegible] ఏర్పాటుచేయబడును. వివరములకు డా|| ఆచంట లక్ష్మీపతి పరిషత్కార్యదర్శి సర్కారు వైద్యాలయం, గవర్నరుపేట, బెజవాడ వ్రాసి తెలుసుకొనవచ్చును.

ఓరుగల్లుజిల్లా ఆంధ్రులకు మనవి

సోదరులారా!

ఆంధ్రమహాసభయొక్క అభివృద్ధికిని ఉద్యమవ్యాప్తికిని ఆంధ్రమహాసభపక్షమున శ్రీ పెండ్యాల రామానుజరావు గారు ఉద్యమ ప్రచారకులుగా నియమించబడినారు.

వారువరంగల్ జిల్లాలో ముఖ్యముగా వరంగల్ నగరమునందును ఉద్యమాభివృద్ధికై ప్రచారం చేస్తూఉంటారు. ప్రచారసందర్భములో సోదరులగు మీవద్దకు శ్రీ రామానుజరావుగారువచ్చి ఆంధ్రమహాసభయొక్క ఆశయాలను మీకర్తవ్యాన్ని గురించి మీకుచెప్పతారు. కావున దేశాభివృద్ధికై పాటుబడుచున్న వారిరాకను మీరు విశ్వసించి ఉద్యమంలో చేరి యథాశక్తి ధనసహాయమును అందజేయగలందులకు ప్రార్థించుచున్నాను.

దేశీయులగు మీయొక్క సహాయంతో ద్వారా మాదగు దేశముయొక్క అభివృద్ధి వికాసము ఆధారపడిఉంటు దన్న సంగతి మీరుమరువకుండుదురుగాక!

ప్రస్తుతం అర్జిగారి కార్యాలయం వరంగల్ లోనే ఉంటుంది. ఇట్లు

కొమరగిరి నారాయణరావు

కార్యదర్శి.

నూతన ప్రపంచ వ్యవస్థ

అమెరీగారి దృక్పథము

లండన్, ఆ 31 "యుద్ధానంతరము ఒక క్రొత్త ప్రపంచము ఏర్పడును. అందులో మనకు గొప్ప బాధ్యత కలుగుచుండగలదు. ఇదివరకు బ్రిటిషుపాలనముక్రింద ఉన్న దేశాలన్నియు తిరిగి జయించబడును అచ్చటి ప్రజలకు ఆమోదమైన ఒక క్రొత్తజీవితము ప్రసాదించవలసిన బాధ్యత మనపైబడును అని ఇండియామంత్రి యల్.ఎస్. అమెరీగారు లండన్ యూనివర్సిటీలో ప్రాచ్యభాషల విద్యార్థులకు బహుమతులు ప్రారంభించుచున్న సందర్భములో చెప్పిరి.

టర్కీ చైనా పర్షియా జపాను భాషలలో కరదివ్యార్థి చేరవాలుదక్కబడినవి.

మిగిలినయూరు భాషలకన్న జపాన్ భాషను ఎన్నుకొన్న విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండుటనుగురించి వ్యాఖ్యానించుచు అమెరీగారు ఇట్లనిరి. "త్వరలోనే మనము జపాను ఆక్రమించిన దేశాలలోను, బహుశాజపానులోను పట్టుకొనగల ఖైదీలను ప్రశ్నించవలసి ఉండునన్న సమ్మకముతోనేవీరు జపానుభాషను నేర్చుకుంటున్నారని నేనుభావించుచున్నాను.

పరిస్థితులు అనుమతించినప్పుడు చైనాకు బర్మారోడ్డు తిరిగి తెరువవలెనని మనము నిశ్చయించినాము. ఆరోడ్డుద్వారా మనమిత్రులకు సరాసరిగా సాయముచేసెదము.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn; Editor S. Prathapa Reddy B. A. B. L.